నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్
1
శుక్రవారం | డిసెంబర్ 29, 2023 | www.navatelangana.com

గురుకుల విద్యార్థి అదృశ్యం

నవతెలంగాణ-ముధోల్

మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థి ఎం.బయ్యసాహెబ్ అదృశ్యమయ్యాడు. ఎస్సై సాయికిరణ్ వివరాల ప్రకారం..విద్యార్థి ముధోల్ గురుకుల కళాశాలలో బైపీసీ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. ఈ నెల 26న ఉదయం 9గంటలకు కళాశాల నుండి బయటకు వెళ్లాడు. దీంతో ప్రిన్సిపాల్ అమృతయ్య, అధ్యాపకులు ఉదయం 11గంటలకు విద్యార్థి స్వగ్రామమైన తానూర్ మండలం వాడ్గాం గ్రామంలో ఉన్న వారి తల్లిదండ్రులకు సమాచారం అందించారు. అదే రోజు సాయంత్రం వరకు చుట్టుపక్కల గ్రామాల్లో వెతికినా ఆచూకీ లభించకపోవడంతో బుధవారం రాత్రి పోలీస్‌స్టేషన్‌లో ప్రిన్సిపాల్ ఫిర్యాదు చేశాడు. కేసు దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై పేర్కొన్నారు.



సామాన్య కార్యకర్తగా ఆర్టీసీ బస్సులో ప్రయాణించిన ఎమ్మెల్యే బొజ్జు

ఉట్నూర్ : నాగ్‌పూర్ భారీ బహిరంగ సభకు ఖానాపూర్ నియోజకవర్గం నుండి కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున గురువారం తరలి వెళ్లారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు అనారోగ్యంతో బాధపడుతున్నా ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ సామాన్య కార్యకర్తగా ఆర్టీసీ బస్సులో నాగ్‌పూర్ సభకు బయలు దేరారు. ఇలా సామాన్య కార్యకర్తగా బస్సులో వెళ్లడం చూసి కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. నాయకుడంటే ఇలా ఉండాలని, అప్పుడే పేద ప్రజలకు న్యాయం జరుగుతుందని అంటున్నారు.



రైల్వే సమస్యలు పరిష్కరించాలని డీఆర్‌ఎంకు వినతి



నవతెలంగాణ-కాగజ్‌నగర్

రైల్వే సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గురువారం హైదరాబాద్‌లో ఎమ్మెల్యే హరీష్‌బాబు రైల్వే డీఆర్‌ఎం భరతేష్‌కుమార్‌జైన్‌ను కోరారు. డీఆర్‌ఎంను అతని కార్యాలయంలో కలిసి సమస్యల గురించి వివరించారు. సికింద్రాబాద్ నుండి కాగజ్‌నగర్‌కు సాయంత్రం సమయంలో కొమురంభీం ఎక్స్‌ప్రెస్ పేరుతో ఒక రైలును అదనంగా నడపాలని, నియోజకవర్గంలో ఉన్న బెంగాళీలు పశ్చిమబెంగాల్ వెళ్లేందుకు వీలుగా సికింద్రాబాద్ నుండి హౌరా వరకు వయా కాగజ్‌నగర్ మీదుగా వారానికి ఒక రైలు నడపాలని కోరారు. కాగజ్‌నగర్ రైల్వేస్టేషన్‌లో లిఫ్ట్‌తో పాటు ఉచిత వైఫై సౌకర్యం ఏర్పాటు చేయాలని, భాగ్యనగర్ ఎక్స్‌ప్రెస్ రైలును సిర్పూరు వరకు పొడిగించాలని, కాగజ్‌నగర్‌లో సంజీవయ్య కాలనీ వద్ద అండర్‌బ్రిడ్జి నిర్మాణంతో పాటు సిర్పూరు(టి) మండలం వేంపల్లి వద్ద పుష్కర కాలంగా పెండింగ్‌లో ఉన్న రైల్వే ఓవర్‌బ్రిడ్జి నిర్మాణాన్ని పూర్తి చేయాలని ఎమ్మెల్యే కోరారు. ఈ సమావేశంలో రైల్వే ఆపరేషన్స్ అధికారి సురేష్‌రెడ్డి, ఎక్సైజ్ ఎస్ఐ వెంకటరమణ పాల్గొన్నారు.

రిమ్స్‌లో చికిత్స పొందిన ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు తీవ్రమైన టైఫాయిడ్ జ్వరంతో బాధపడుతూ గురువారం రిమ్స్‌లో చికిత్స పొందారు. మంగళవారం రాత్రి ఎమ్మెల్యే ఒక్కసారిగా అస్వస్థతకు గురయ్యారు. దీంతో ఆయన ఉట్నూర్ ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందారు. వైద్యులు విశ్రాంతి తీసుకోవాలని సూచించినప్పటికీ మంత్రి సీతక్క జిల్లాలో అధికారిక కార్యక్రమాల్లో పాల్గొనగా ఆమె వెంట ఎమ్మెల్యే బొజ్జు కూడా పాల్గొన్నారు. దీంతో మళ్లీ అస్వస్థతకు గురైన ఆయన గురువారం మధ్యాహ్నం ఒంటి గంటకు రిమ్స్‌లో చేరారు. డైరెక్టర్ జైసింగ్ రాథోడ్ పర్యవేక్షణలో వైద్య సిబ్బంది ఆయనకు వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ ర్యాలీలో పాల్గొనడానికి నాగ్‌పూర్ బయల్దేరి వెళ్లారు.

విద్యార్థి దశలోనే సుస్థిర జీవనం అలవర్చుకోవాలి



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

విద్యార్థి దశలోనే సుస్థిర జీవన విధానం అలవర్చుకోవాలని నేషనల్ గ్రీన్ కోర్ ప్రాజెక్ట్ అధికారి బి.విద్యాసాగర్ సూచించారు. గురువారం లిటిల్ ఫ్లవర్ హైస్కూల్‌లో ఎన్జీసీ ఆధ్వర్యంలో సుస్థిర జీవన విధానంపై నిర్వహించిన జిల్లా స్థాయి సదస్సులో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా విద్యాధికారి ప్రణీత హాజరై మాట్లాడుతూ దైనందిన జీవితంలో మనం చేస్తున్న పొరపాట్లు అలవాట్లతో ప్రకృతి దెబ్బతింటుందని, కాలుష్యం పెరుగుతుందని తెలిపారు. వీటిపై అవగాహన పెంచుకుంటే గాలి, నీరు, నేల కలుషితం కాకుండా చూడవచ్చని, పర్యావరణ పరిరక్షణలో భాగమవడం సులభం అవుతుందన్నారు. చెత్త నిర్వహణ కంపోస్టు ఎరువుల తయారీ, కాలుష్య విధానాన్ని చిన్నచిన్న ప్రయోగాలతో ప్రత్యక్షంగా వివరించారు. పరిశుభ్రత ఇంటి నుంచే మొదలైతే చాలా వ్యాధులకు అడ్డుకట్ట వేయగలమని రిసోర్స్ పర్సన్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. జిల్లాలోని 50 ప్రభుత్వ పాఠశాలలకు చెందిన సుమారు 200 మంది విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అలాగే సంతోష్ ఆధ్వర్యంలో నిర్వహించిన మ్యాజిక్ షో ఆకట్టుకుంది. కార్యక్రమంలో స్టేట్ రిసోర్స్ పర్సన్స్ మేజర్ శివ కిరణ్, వెంకటేశ్వర్లు, ఎన్జీసీ జిల్లా సమన్వయకర్త కంటె నర్సయ్య, జిల్లా సైన్స్ అధికారి కె.రఘు రమణ, అకడమిక్ కోఆర్డినేటర్ ఆరె భాస్కర్, సెక్టోరియల్ అధికారులు నారాయణ, సుజాత్‌ఖాన్, పాఠశాల ప్రిన్సిపాల్ దేవేందర్ పటాస్కర్ పాల్గొన్నారు.

కలిసిరాని కాలం..!

- ఆశించిన దిగుబడి రాక అన్నదాతల కుదేలు
- తొలినాళ్లలో వరదలు..చివర అకాల వర్షాలు
- పండిన పంటకు లభించని గిట్టుబాటు ధర
- కూరగాయలు, ఆకుకూరల పంటలకు తీవ్ర నష్టం
- 2023 ఏడాదిలో తీవ్రంగా నష్టపోయిన కర్షకులు

2023 నవతెలంగాణ వ్యవసాయం రౌండప్

వ్యవసాయాన్ని నమ్ముకొని జీవనం సాగిస్తున్న అన్నదాతలకు కష్టాలు తప్పడం లేదు. కాలం మీద ఆధారపడి సాగు చేస్తున్న కర్షకులు కష్టాల కడలిలో చిక్కుకుంటున్నారు. ఆశించిన దిగుబడి రాక..పండిన పంటలకు మార్కెట్‌లో గిట్టుబాటు ధర లభించక ఆర్థికంగా నష్టాన్ని చవిచూస్తున్నారు. ఖరీఫ్ తొలినాళ్లలో అధిక వర్షాలతో వరదలు సంభవించి పంట పొలాలను ముంచెత్తగా.. పంట చేతికొచ్చే సమయంలో అకాల వర్షాలు మరింత నష్టాలను తెచ్చిపెట్టాయి. గతేడాది జరిగిన నష్టాన్ని పూరించుకుందామని అనేక ఆశలతో సాగు ప్రారంభించిన అన్నదాతలకు 2023 ఏడాది సైతం కలిసి రాలేదు. ప్రధాన పంటలైన పత్తి, సోయా, కందులతో పాటు కూరగాయలు, ఆకుకూరల పంటలు తెగుళ్ల కారణంగా నష్టపోయాయి. ఫలితంగా అన్నదాతలు పంట కోసం పెట్టిన పెట్టుబడి కూడా రాక ఆర్థికంగా నష్టపోవాల్సి వచ్చింది. మార్కెట్‌లో గిట్టుబాటు ధర రాకపోయినా ఈ ఏడాది చివరలో ఎన్నికలు రావడంతో అధికారులు, ప్రజాప్రతినిధులు రైతుల సమస్యలపై దృష్టిసారించలేదనే విమర్శలు వ్యక్తమయ్యాయి.

నవతెలంగాణ- ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో వ్యవసాయమే జీవనాధారంగా బతుకీడుస్తున్న అన్నదాతలకు కాలం కలిసి రావడం లేదు. ఏటా అప్పులు తీసుకొచ్చి పంటలు సాగు చేస్తున్న అన్నదాతలు మరింత అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు. ఉమ్మడి జిల్లాలో సుమారు 11లక్షల ఎకరాల్లో పత్తి పంట వేయగా.. 1.35లక్షల ఎకరాల్లో సోయా, మరో 60వేల ఎకరాల్లో కంది పంట వేశారు. మంచిర్యాల, నిర్మల్ జిల్లా పరిధిలో సుమారు 2.50లక్షల ఎకరాల్లో వరి పంట వేశారు. ఉమ్మడి జిల్లా రైతులు అధికంగా ఆధారపడే పత్తి పంట తీవ్రంగా నష్టానికి గురిచేసింది. ఖరీఫ్ సీజన్ ప్రారంభంలో అధిక వర్షాలు కురవడంతో మొలక దశలోనే పత్తి పంట నాశనమైంది. పంట ఎదిగిన తర్వాత అకాల వర్షాలు రావడంతో మరోసారి పూత, కాత రాలిపోయింది. దీంతో రైతులు ఆశించిన దిగుబడి రాలేదు. ఒక్కో ఎకరానికి కనీసం 10క్వింటాళ్ల వరకు దిగుబడి రావాల్సి ఉండగా.. కేవలం 4 నుంచి 6క్వింటాళ్ల వరకే పరిమితమైందని రైతులు చెబుతున్నారు.



మరోపక్క శనగ పంట కూడా ఎదుగలేకపోయింది. మిర్చికి వైరస్ తెగుళ్ల సోకి దిగుబడి రాలేదు. వీటితో పాటు ధాన్యం పంటలు సైతం తీవ్ర నష్టాన్ని మిగిల్చాయి. ప్రభుత్వం నుంచి రావాల్సిన వరద సాయం అనేక మంది అన్నదాతల దరికి చేరలేదు.

గిట్టుబాటు ధర కరువు..!

పండించిన పంట దిగుబడి రాక అవస్థలు పడుతున్న అన్నదాతలకు మార్కెట్‌లో కనీసం మద్దతు ధర కూడా దక్కని పరిస్థితి ఉంది. కిందటేడాది పంటలకు గిట్టుబాటు ధర రాకపోయినా..కనీసం మద్దతు ధరైనా దక్కింది. కానీ ఈ ఏడాది అది కూడా రాకపోవడంతో అన్నదాతలు తీవ్ర నిరాశలో కూరుకుపోయారు. ఈ ఏడాది పత్తికి ప్రభుత్వ మద్దతు ధర క్వింటాల్‌కు రూ.7020 ఉండగా మార్కెట్‌లో మాత్రం క్వింటాల్‌కు రూ.6700 వరకు పలికింది. ప్రభుత్వ మద్దతు ధరతో కొనుగోలు చేయాల్సిన సీసీఐ సైతం 12శాతం తేమ దాటితో కొనుగోళ్లకు నిరాకరించింది. ఇక ప్రయివేటులో కేవలం రూ.6700మాత్రమే ఉండటంతో గత్యంతరం లేని పరిస్థితిలో రైతులు పత్తిని విక్రయించాల్సి వచ్చింది. మద్దతు ధర లభించకపోతే రైతులు ప్రతి ఏటా మార్కెట్‌లో ఆందోళన కార్యక్రమాలు చేపట్టేవారు. అధికారులు, ప్రజాప్రతినిధులు సమస్యను పరిష్కరించి రైతులకు కొంతైనా లాభం చేకూర్చేవారు. కానీ ఈ ఏడాది అసెంబ్లీ ఎన్నికలు ఉండటంతో మార్కెట్‌వైపు ఎవరూ దృష్టిసారించలేదు. ఎన్నికల నిర్వహణలో అధికారులు.. ప్రచార పర్వంలో నాయకులు ఉండటంతో రైతులను పట్టించుకున్న సందర్భాలు లేకుండా పోయాయి.

ప్రభుత్వ సాయం కోసం..!

ఈ ఏడాది ఖరీఫ్‌లో ప్రభుత్వం రైతుబంధు సాయాన్ని విడుదల చేసింది. రబీ సీజన్‌లో ఎన్నికలు రావడంతో వివిధ కారణాలతో ఈ సాయం నిలిచిపోయింది. అంతలోనే ప్రభుత్వం మారిపోవడం.. కొత్త సర్కారు కొలువు దీరడంతో రబీ సీజన్‌లో రావాల్సిన రైతుబంధు డబ్బులు ఇంకా విడుదల కావడం లేదు. దీంతో రైతులు వాటి కోసం ఆశగా ఎదురుచూస్తున్నారు. మరోపక్క గత ప్రభుత్వం రూ.లక్ష లోపు రుణమాఫీ చేయడంతో రూ.లక్ష కలిగిన రుణం కలిగిన అనేక మంది రైతులు మాఫీ కోసం ఎదురుచూస్తున్నారు. మరోపక్క కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే రూ.2లక్షలు రుణమాఫీ చేస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించింది. ప్రభుత్వ హామీ నెరవేరడం కోసం అన్నదాతలు ఆతృతగా ఎదురుచూస్తున్నారు.






సందట్లో సడేమియా

- అర్హత లేకున్నా గజిటెడ్ సంతకాలు
- డబ్బుల కోసం కక్కుర్తి
- సహ చట్టం కార్యకర్త ఫిర్యాదుతో వెలుగులోకి..

నవతెలంగాణ-కాగజ్‌నగర్

కొత్తగా వచ్చిన ప్రభుత్వం, కొత్తగా ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు. ఆ పథకాలు దరి చేరాలంటే కొత్తగా ధ్రువీకరణ పత్రాలు. ఆ పత్రాల మీద గజిటెడ్ సంతకాలు. ఇంకేముంది, తనది గజిటెడ్ హోదా అని డబ్బులు దండుకునేటోళ్లు కాగజ్‌నగర్‌లో తయారయ్యారు. సందట్లో సడేమియా అంటే ఇదేనేమో అనే చర్చ ఇప్పుడు కాగజ్‌నగర్‌లో కొనసాగుతోంది. డబ్బులు పోతే పోనీ కాని వెంటనే గజిటెడ్ సంతకం అవుతుందా లేదా అనేది ఇక్కడ ముఖ్యమంటూ పలువురు హోదా లేని వ్యక్తుల వద్దకు వెళ్లి గజిటెడ్ సంతకాలు తీసుకుంటున్నారు. కాగజ్‌నగర్‌లో ఒక వైద్యుడు తాను గజిటెడ్ కాకున్నా గజిటెడ్ అంటూ సంతకాలు పెట్టడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. పలువురు కుల ధృవీకరణ పత్రాల కోసం తహసీల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకుంటున్నారు. ఇందుకు గజిటెడ్ సంతకం కావాలి. ఆ సంతకాన్ని పట్టణానికి చెందిన ఒక ఎంబీబీఎస్ వైద్యుడు చేస్తున్నాడు. పలువురి వద్ద రూ.100 నుండి మొదలుకొని రూ.500 వరకు వసూలు చేసి సంతకాలు చేస్తున్నాడనే ఆరోపణలు ఉన్నాయి. సంతకం వద్ద వేసే స్టాంప్ కూడా తన ప్రైవేట్ నర్సింగ్‌హోం స్టాంప్ వేస్తున్నాడు. ప్రైవేట్ నర్సింగ్‌హోం వైద్యునికి గజిటెడ్ హోదా ఎలా వచ్చిందనేది ఇక్కడ ప్రశ్నార్థకంగా మారింది. దీనిపై గురువారం సహ చట్టం కార్యకర్త ఎండీ అజీమ్ రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశాడు.



సహ చట్టం కార్యకర్త ఫిర్యాదు కాపీ



CERTIFICATE

CERTIFICATE

Veterinary Assistant Surgeon
Primary Veterinary Centre
Kagaznagar
Dist. Kumram Bheem Asf.

ప్రైవేట్ నర్సింగ్‌హోం వైద్యుడు గజిటెడ్ సంతకం చేసిన కాపీ

దరఖాస్తుదారులే గజిటెడ్ అధికారి అవునా కాదా తెలుసుకొని సంతకం తీసుకోవాలని, ఇది మా పరిధిలోకి రాదని రెవెన్యూ అధికారులు తననే దబాయిస్తూ మాట్లాడుతున్నారని ఫిర్యాదుదారుడు అజీమ్ వాపోయాడు. దీనిపై తహసీల్దార్ కిరణ్‌ను సంప్రదించే ప్రయత్నం చేయగా ఆయన అందుబాటులోకి రాలేదు.

మున్సిపల్ ఛైర్మన్ వర్సెస్ మాజీ ఎమ్మెల్యే

- కోనప్పపై విమర్శలు సంధించిన ఛైర్మన్ సద్దాం హుస్సేన్
- 20 ఏళ్ల నుండి తిరుగుతున్న గిరీష్‌ను కోనప్ప ఎందుకు ఛైర్మన్ చేయలేదు
- ఎమ్మెల్యేగా ఓటమిని తట్టుకోలేకపోతున్నాడంటూ విమర్శలు





నవతెలంగాణ-కాగజ్‌నగర్


కాగజ్‌నగర్ మున్సిపాలిటీ బీఆర్‌ఎస్‌లో అసమ్మతి భగ్గుమంది. గత కొన్ని రోజుల నుండి చాప కింద నీరులా ఉన్న అసమ్మతి, మున్సిపల్ అవిశ్వాసం పుణ్యమా అని బహిర్గతమైంది. మున్సిపల్ ఛైర్మన్ సద్దాం హుస్సేన్‌పై ఈనెల 20న 24 మంది కౌన్సిలర్లు అవిశ్వాసం పెట్టిన విషయం తెల్సిందే. ఇందులో ఇద్దరు మినహా మిగిలిన వారంతా బీఆర్‌ఎస్ పార్టీకి చెందిన వారే ఉండడం, అదే పార్టీకి చెందిన ఛైర్మన్‌పై అవిశ్వాసం పెట్టినా మాజీ ఎమ్మెల్యే కోనప్ప నోరు మెదపకపోవడంతో దీని వెనుక ఆయన హస్తం ఉందనే అపోహలు వచ్చాయి. ఈ అపోహలను నిజం చేస్తూ గురువారం మున్సిపల్ ఛైర్మన్ సద్దాంహుస్సేన్ సోషల్ మీడియాలో ఒక వీడియో విడుదల చేశారు. మాజీ ఎమ్మెల్యే కోనప్ప ఎమ్మెల్యేగా ఓటమిని తట్టుకోలేకపోతున్నాడని విమర్శించారు. గెలుపును ఎంత ఆస్వాదిస్తామో, ఓటమిని కూడా అదే స్థాయిలో అస్వాదించాలని, ఇది మాజీ ఎమ్మెల్యేకు లేదని విమర్శించారు. మొన్నటి అసెంబ్లీ ఎన్నికలలో పట్టణంలో బీఆర్‌ఎస్‌కు మెజార్టీ రాలేదనే కోపంతోనే ఇదంతా చేస్తున్నాడని ఆరోపించారు. గత 20 ఏళ్లుగా కోనప్ప వెంట తిరుగుతున్న ఆర్ గిరీష్‌కుమార్‌ను ఎందుకు ఛైర్మన్ చేయలేదని ఛైర్మన్ ఆ వీడియోలో కోనప్పను ప్రశ్నించారు. తాను సిర్పూరు నియోజకవర్గం మొత్తం తిరిగి మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప వైఖరి గురించి ప్రచారం చేస్తానని, ఆయన ఓటమిని తట్టుకోలేకనే ఈ డ్రామా ఆడుతున్నట్లు కార్యకర్తలకు వివరించి చెపుతానని అన్నారు.

దరఖాస్తు ఫారాలను ప్రభుత్వమే అందజేయాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి దర్శనాల మల్లేష్

నవతెలంగాణ -ఆదిలాబాద్‌అర్బన్

ఆరు గ్యారంటీల దరఖాస్తు ఫారాలను ప్రభుత్వమే సరఫరా చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి దర్శనాల మల్లేష్ డిమాండ్ చేశారు. గురువారం స్థానిక సుందరయ్య భవనంలో మాట్లాడారు. వివిధ వార్డుల్లో ఏర్పాటు చేసిన ప్రజాపాలన 6గ్యారంటీల దరఖాస్తుల స్వీకరణ కేంద్రాల వద్ద సిబ్బందికి, లబ్ధిదారులకు తగిన ఏర్పాట్లు చేయకపోవడంపై అసహనం వ్యక్తం చేశారు. ప్రజాపాలనలో భాగంగా ఆరు గ్యారంటీల అమలు కోసం గురువారం నుండి స్వీకరిస్తున్న దరఖాస్తు కేంద్రాలను పార్టీ సందర్శించిందని తెలిపారు. కేంద్రాల్లో ప్రజలు, సిబ్బంది అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని చెప్పారు. తనతోపాటు జిల్లా కమిటీ సభ్యులు బొజ్జ ఆశన్న విద్యానగర్, రణదివేనగర్ కాలనీల్లో ప్రజాపాలన సెంటర్‌లను సందర్శించగా రణదివెనగర్‌లో కేవలం 50 దరఖాస్తులు మాత్రమే అధికారులు పంపిణీ చేశారన్నారు. సెంటర్‌లో దాదాపు 200 మంది లబ్దిదారులున్నారని, వారందరికీ దరఖాస్తు ఫారాలు సరిపోకపోవడంతో సెట్‌కు రూ.20చెల్లించి కొనుగోలు చేశారని తెలిపారు. దరఖాస్తుకు ఆధార్, రేషన్ కార్డు మాత్రమే జతపరిచాల్సి ఉండగా అవగాహన లేకపోవడంతో ఇతర కరెంట్ బిల్లు, గ్యాస్ బుక్, బ్యాంకు అకౌంట్, కుల ధ్రువీకరణ తదితర పత్రాలు జిరాక్స్ తీయించి జత చేశారన్నారు. దీంతో ప్రజలపై అదనపు భారం పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. జిరాక్స్ సెంటర్లలో ఇష్టారీతిన డబ్బులు వసూలు చేశారని పేర్కొన్నారు. ఉదయం 7గంటల నుండే ఆశాలు, అంగన్వాడీలు, మెప్మా తదితర సిబ్బంది విధుల్లో ఉన్నా టిఫిన్, టీలు, కనీసం తాగునీరు కూడా ఏర్పాటు చేయలేదని విచారం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం, సంబంధిత అధికారులు లబ్దిదారులకు సరిపడా దరఖాస్తు ఫారాలు పంపిణీ చేసి సిబ్బందికి తగిన ఏర్పాట్లు చేయాలని డిమాండ్ చేశారు.



ఆదిలాబాద్‌లో అదృశ్యమై.. నిజామాబాద్‌లో దొరికి..

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఇంట్లో తల్లిదండ్రులకు చెప్పకుండా ఓ పాఠశాలకు చెందిన నలుగురు బాలికలు అదృశ్యమైన ఘటన జిల్లాలో కలకలం రేపింది. ఈ ఘటనపై ఎస్పీ ఉదయ్ కుమార్‌రెడ్డి గురువారం వివరాలు వెల్లడించారు. మావల పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఓ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న నలుగురు బాలికలు బుధవారం అదృశ్యమయ్యారు. రాత్రైనా ఇంటికి రాకపోవడంతో బాలికల తల్లిదండ్రులు మావల పోలీసులకు తెలిపారు. పోలీసులు వెంటనే రంగంలోకి దిగి వారిని వెతికే పనిలో నిమగ్నమయ్యారు. బాలికల స్నేహితుల నుండి వివరాల సేకరించారు. చివరగా వారు వాడిన ఇన్‌స్టాగ్రామ్‌తో నిజామాబాద్‌లో ఉన్నట్లు గుర్తించారు. వెంటనే పోలీసులు బుధవారం రాత్రి నిజామాబాద్‌కు వెళ్లి బాలికలను తీసుకొచ్చి తల్లిదండ్రులకు అప్పగించారు. ఇంట్లో తల్లిదండ్రులు తమ పిల్లలపై నిఘా పెట్టాలని, అతిగా ఫోన్ వాడకుండా చూడాలని ఎస్పీ సూచించారు.

బోథ్‌ను రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-బోథ్

మండల కేంద్రాన్ని రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలని గురువారం ఆదిలాబాద్‌కు వచ్చిన మంత్రి సీతక్కకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గత ప్రభుత్వం నిర్లక్ష్యంతో బోథ్ మండల కేంద్రాన్ని రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు కాలేదని అన్నారు. బోథ్ మండల కేంద్రాన్ని రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటుతో పాటు మండల కేంద్రంలో ఫైర్ స్టేషన్, తరలిపోయిన కార్యాలయాలు వెంటనే రప్పించాలని తెలిపారు. వాటికి నూతన భవనాలను నిర్మించాలని కోరారు. స్పందించిన మంత్రి త్వరలోనే సమస్యలకు పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బోథ్ బచావో ఆందోళన సమితి, రెవెన్యూ డివిజన్ సాధన సమితి, సభ్యులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ ఆవిర్భావ సభకు తరలిన మండల నాయకులు

నవతెలంగాణ-లక్ష్మణచాంద

నాగ్‌పూర్‌లో నిర్వహిస్తున్న జాతీయ కాంగ్రెస్ పార్టీ 139వ ఆవిర్భావ దినోత్సవ సంబరాలు, ర్యాలీకి గురువారం మండల కాంగ్రెస్ నాయకులు తరలి వెళ్లారు. ప్రజా సంక్షేమమే తమ పార్టీ ఎజెండా అని రాబోయే రోజుల్లో కేంద్రంలో అధికారంలోకి రావడం ఖాయమని పేర్కొన్నారు. ప్రజా సంక్షేమానికి పెద్ద పీఠ వేస్తామని అన్నారు. మండలంలోని అన్ని గ్రామాల నుంచి కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో వొద్నల రాజేశ్వర్, ఈటెల శ్రీనివాస్, అట్ల రాంరెడ్డి, అట్ల రవీందర్‌రెడ్డి, సమ్మెట రవి, రాంరెడ్డి, నగేష్, పృథ్వి, వినేష్, రాజేందర్, వొద్నలా ప్రభాకర్ పాల్గొన్నారు.



పాలనను మరింత చేరువ చేసేందుకే..

- రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి డి.అనసూయ (సీతక్క)



జైనథ్ మండలంలోని జామినిలో..

నవతెలంగాణ-జైనథ్

పాలనను ప్రజలకు మరింత చేరువ చేయడంతో పాటు ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలను అందించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రారంభించిందని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి డి.అనసూయ సీతక్క అన్నారు. గురువారం మండలం జామిని గ్రామంలో ప్రజాపాలన గ్రామసభకు ఆమె ముఖ్యఅతిథిగా హాజరై కార్యక్రమాన్ని జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా ప్రజాపాలన కార్యక్రమం ప్రవేశపెట్టి అభయహస్తం గ్యారంటీల అమలుకు శ్రీకారం చుట్టిందన్నారు. 28 నుంచి జనవరి 6 వరకు పని దినాలలో ప్రతి గ్రామ పంచాయతీ, మున్సిపాలిటీలలోని ప్రతి వార్డులలో సదస్సులు నిర్వహించి, ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. మహాలక్ష్మి, రైతు భరోసా, చేయూత, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు వంటి పథకాలకు దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు. విద్యా, వైద్యం, రోడ్డు, సాగు, తాగునీరు, స్వయం ఉపాధి పథకాల మంజూరు, తదితర సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను ప్రజలు సమర్పించవచ్చని తెలిపారు. ప్రజలు సమర్పించిన దరఖాస్తులను పరిశీలించి, అర్హులైన లబ్దిదారులకు సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని వివరించారు. గ్రామాలలో మౌళిక సదుపాయాలు కల్పించి, ఆదర్శ గ్రామపంచాయతీలుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషిచేస్తుందని తెలిపారు. ఇప్పటికే ఆర్టీసీ బస్సులలో మహిళలు, బాలికలకు ఉచిత ప్రయాణం, ఆరోగ్యశ్రీ పరిమితి రూ.10లక్షలకు పెంపు హామీని నెరవేర్చామని, 100 రోజుల్లో మిగిలిన గ్యారంటీలు అమలు చేస్తామన్నారు. అనంతరం దరఖాస్తు స్వీకరణకు ఏర్పాటు చేసిన కౌంటర్‌లను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించి, దరఖాస్తులను స్వీకరించారు. అంతకుముందు గ్రామంలోని కుమురంభీం విగ్రహానికి మంత్రి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఖుష్బు గుప్త పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ కిషన్, డీపీఓ శ్రీనివాస్, ఎంపీడీఓ గజానంద్, జెడ్పీటీసీ అరుంధతి, ఎంపీపీ గోవర్ధన్, సర్పంచ్ పెందూర్ కాంతాబాయి, ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

లక్ష్మణచాంద : ప్రజాపాలన కార్యక్రమంలో 5 పథకాలకు సంబంధించిన దరఖాస్తులు స్వీకరిస్తున్నామని, దీనిని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ శేఖర్ అన్నారు. గురువారం మండలంలోని పొట్టపెల్లి(కె) గ్రామంలో ప్రజాపాలన కార్యక్రమాన్ని మండల ప్రత్యేక అధికారి శ్యామ్ రావు రాథోడ్, ఎంపీపీ అడ్వాల పద్మ, జెడ్పీటీసీ ఓస రాజేశ్వర్‌ల ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ప్రజలు అందరూ ఎలాంటి తప్పులు దొర్లకుండా దరఖాస్తులు అందజేయాలని సూచించారు. జెడ్పీటీసీ ఓస రాజేశ్వర్ మాట్లాడుతూ అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజలు అందరూ భాగస్వాములు అవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీలత, ఎంపీఓ నసీరుద్దీన్, స్థానిక సర్పంచ్ ఉల్వాజీ హైమావతి రాజు, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, మండల వ్యవసాయధికారి ప్రవీణ్ కుమార్, విద్యుత్‌శాఖ సిబ్బంది, వైద్య సిబ్బంది, ఐకేపీ సిబ్బంది, ఆశా సిబ్బంది జడ్డి సుమలత, ఈజీఎస్ సిబ్బంది, పోలీస్ సిబ్బంది, మండల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ప్రజాపాలన కార్యక్రమాన్ని పరిశీలించిన అదనపు కలెక్టర్...

పొట్టపెల్లి(కె) గ్రామంలో కొనసాగుతున్న ప్రజాపాలన కార్యక్రమాన్ని అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్ పరిశీలించారు. అక్కడ ప్రజలకు కల్పించిన సౌకర్యాలను పరిశీలించారు. ప్రజాపాలనకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు.



కడెం : ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ బొడ్డు గంగన్న అన్నారు. గురువారం మండలంలోని నచ్చన్‌ఎల్లాపూర్ గ్రామంలో ప్రజాపాలన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ బొడ్డు గంగన్న మాట్లాడుతూ అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ కూడా సంబంధిత ధృవపత్రాలపై తమ వ్యక్తిగత వివరాలు నమోదు చేసి సంబంధిత జిరాక్స్ కాపీలను అధికారులకు అందజేయాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ విజయలక్ష్మి, ఎంపీడీఓ వెంకటేశ్వర్లు, ఎంపీఓ ఉపేందర్, ఏఓ సంధ్య, ఏఈ సుమన్ కుమార్, ఏపీఓ జయదేవ్, ఏపీఎం రాజారామ్, సూపర్‌వైజర్ గోపాల్, కార్యదర్శి రమాదేవి, గ్రామస్తులు పాల్గొన్నారు.

తాంసి : కాంగ్రెస్ ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన 6 గ్యారంటీల అమలు పరిచేందుకు ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రవేశపెట్టి గ్రామాల్లో అధికారులు లబ్ధిదారుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. గురువారం నుంచి ఆయా గ్రామాలలో గ్రామసభలలో అధికారులు దరఖాస్తులను స్వీకరించారు. అందులో భాగంగా తాంసి, వాడ్డాడి, ఆట్నంగూడ, భీంపూర్‌లోని జల్కోరి, టెక్డి రాంపూర్ గ్రామాల్లో తహసిల్దార్, ఎంపీడీఓ సర్పంచ్ ప్రజాప్రతినిధులతో పాటు మండలంలోని వివిధ శాఖల అధికారులు పాల్గొని ఉదయం నుంచి సాయంత్రం 6 గంటల వరకు దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓలు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన 6 గ్యారంటీల కార్యక్రమం జనవరి ఆరో తేదీ వరకు ప్రతిరోజు రెండు గ్రామాలు చొప్పున గ్రామసభలు నిర్వహించి, ఆరు గ్యారంటీలకు సంబంధించిన దరఖాస్తులను తీసుకోవడం జరుగుందని అన్నారు. దరఖాస్తుని క్షుణ్ణంగా చదివి తప్పులు లేకుండా నింపాలని అన్నారు. ఆధార్ కార్డు, రేషన్ కార్డు కాపీలను జత చేయాలన్నారు. దరఖాస్తు ఫారాలను ప్రభుత్వమే ఉచితంగా ఇంటింటికి అందించడం జరుగుతుందని అన్నారు. ప్రజలు ఎవరు ఆందోళన చెందకుండా గ్రామసభ రోజుననే దరఖాస్తులను అధికారులకు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ లక్ష్మి, ఎంపీడీఓ భూమయ్య, శ్రీనివాస్, జెడ్పీటీసీలు రాజు, సుధాకర్, సర్పంచ్ శ్రీనివాస్, తొడసం సాంబు, వివిధ శాఖల అధికారులు ఉన్నారు.



తాంసి, భీంపూర్ మండలాల్లో..

ఆదిలాబాద్ రూరల్ : ప్రజాపాలనను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ గండ్రత్ రమేష్ అన్నారు. గురువారం ఆదిలాబాద్ మండలంలోని కచ్‌కంటి, దిమ్మ గ్రామాల్లో అభయహస్తం, ప్రజాపాలనలో పాల్గొని దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ 6 గ్యారంటీలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ లక్ష్మీకాంత్. తహసీల్దార్ దిలీప్ కుమార్, వ్యవసాయ అధికారి అశ్రాప్, వివిధ శాఖల అధికారులు సర్పంచ్‌లు కుర్ర లక్ష్మి శ్రీనివాస్, దిమ్మ సర్పంచ్ గంగమ్మ పాల్గొన్నారు.

కుభీర్ : కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ఆరు గ్యారంటిలను ప్రజలకు అందించేందుకు కాంగ్రెస్ కృషి చేస్తుందని ఎంపీపీ తూము లక్ష్మీబాయి అన్నారు. గురువారం మండలంలోని అంతర్ని, కుప్టి, గ్రామంలో చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమాన్ని స్థానిక సర్పంచులు సునీత దేవిదాస్, గంగాబాయి, రమేష్‌తో కలిసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మొదటి రోజున మండలంలో 6 గ్రామ పంచాయతీలు మలేగాం, డోడార్నా, రాంనాయక్ తండా, సౌన పాంగ్రా, గ్రామంలో ప్రత్యేక అధికారులను నియమించి, ప్రజలకు అవసరమైన ఆరు గ్యారంటీల దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ఆరు గ్యారంటీలను ప్రజలకు అందించేందుకు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి హనుమండ్లు, మండల ఎంపీడీఓ లింబాద్రి, తహసీల్దార్ సోము, ఎంఈఓ చంద్రకాంత్, ఆయా గ్రామాల సర్పంచులు మహిపాల్‌రెడ్డి, సంగీత, ఆనంద్ రాథోడ్, శంకర్ మండల నాయకులు రాజేశ్వర్, రమేష్, గ్రామాల పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.



లక్ష్మణచాంద మండలంలో..



కడెంలో..

విద్యార్థులకు పెన్నులు, నోట్ బుక్‌ల పంపిణీ



నవతెలంగాణ-కడెం

కాంగ్రెస్ పార్టీ 138వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం ధర్మాజీపేట్, కుర్రగూడెంలో యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పొద్దుటూరి సతీషరెడ్డి విద్యార్థులకు పెన్నులు, నోట్ బుక్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సతీష్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వ విద్యాలయాలపై ప్రత్యేక దృష్టి పెడుతుందని అన్నారు. ప్రతి ఒక్కరికి నాణ్యమైన విద్య అందజేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. విద్యార్థులు కష్టపడి చదువుల్లో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వాజీద్‌ఖాన్, షేక్ రఫీక్, కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు జగన్‌రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఒడ్నాల సత్యం, మాజీ డైరెక్టర్ రహీం, బబ్లూ, యాదగిరి, సలీమ్, సత్యం చారి, అశోక్, భీమేష్, రాజన్న పాల్గొన్నారు.

బడి బయటి పిల్లలను పాఠశాలలో చేర్పించాలి



నవతెలంగాణ-లక్ష్మణచాంద

మండలంలోని బడి బయట పిల్లలను పాఠశాలలో చేర్పించాలని సీఆర్పీలు సుధాకర్, మహేందర్, రోజరాణి తెలిపారు. సర్వేలో భాగంగా గురువారం పీచర గ్రామపంచాయతీ పరిధిలో ఇటుక బట్టీల వద్ద వలస కూలీల పిల్లలను ముగ్గురిని గుర్తించారు. ధర్మారం గ్రామంలో వినికిడి లోపం గల ఇద్దరు పిల్లలను గుర్తించారు. ప్రతి సంవత్సరం నిర్వహించే సర్వేలో భాగంగా 6 నుంచి 14 సంవత్సరాల బాలబాలికలను 6 నుంచి 18 సంవత్సరాల శారీరక, మానసిక వైకల్య లక్షణాలను కలిగిన బాల, బాలికలను గుర్తించారు. ఈ ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థుల లోపాలకు అనుగుణంగా ప్రత్యేకమైనటువంటి ఉపకరణాలు వారి వారికి అందించడం జరుగుతుందని తెలిపారు. శారీరక అంగవైకల్యం కలిగిన బాల బాలికల వీల్ చైర్స్, వినికిడి లోపం గల విద్యార్థులకు హియరింగ్ మిషన్స్ అందజేయనున్నట్టు తెలిపారు. 10సంవత్సరాలు పైబడిన బాలికలు బడి బయట ఉన్నట్లయితే దగ్గరలో ఉన్న కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో ప్రవేశం కల్పించాలని అన్నారు.

ఏజెన్సీ దళితుల సమస్యలను పరిష్కరించాలి

నవతెలంగాణ-నార్నూర్

ఏజెన్సీ ప్రాంతంలో దళితులు తరతరాలుగా నివసిస్తూ ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని సామాజిక న్యాయం సాధికారత కేంద్ర మంత్రి వెంకట నారాయణ స్వామికి ఏజెన్సీ ఉమ్మడి జిల్లాల దళితుల నాయకులు వినతిపత్రం అందజేశారు. గురువారం సాయంత్రం కర్ణాటక రాష్ట్రం బీదర్ జిల్లాలో మాతంగ్ ఋషి సంస్కార కేంద్ర నిర్వహకులు శాలువాతో సన్మానించారు. ఏజెన్సీ ప్రాంతంలో దళితులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను వివరించారు. కేంద్రమంత్రి సానుకూలంగా స్పందిస్తూ ఏజెన్సీ దళితుల సమస్యల విషయాన్ని పార్లమెంట్‌లో చర్చిస్తామని హామీ ఇచ్చినట్లు దళిత నాయకులు పేర్కొన్నారు. సన్మాన కార్యక్రమంలో మాతంగ్ ఋషి సంస్కార కేంద్ర వ్యవస్థాపకులు పండరి సూర్యవంశి, అధ్యక్షులు నర్సింగ్ మోరే, పాండురంగ్ సాగోరే, ఘాటే రామ్, అరవింద్ కల్వలే, వామన్‌రావ్ వాగ్మారే, సభ్యులు కాంబ్లే డిగాంబర్, అనిరుధ్ కేంద్రే ఉన్నారు.

సీఈఐఆర్ ద్వారా మొబైల్ ఫోన్స్ అందజేత

నవతెలంగాణ-నిర్మల్

మొబైల్ ఫోన్ పోయిందా వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్‌లో కానీ సీఈఐఆర్ పోర్టల్‌లో గాని ఫిర్యాదు చేయాలని జిల్లా ఎస్పీ ప్రవీణ్ కుమార్ అన్నారు. గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలో వివిధ పోలీస్ స్టేషన్‌లలో మొబైల్ ఫోన్స్ పోగొట్టుకున్న బాధితులకు మొబైల్ ఫోన్స్ కనిపెట్టి తిరిగి అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడారు. జిల్లాలో సీఈఐఆర్ వెబ్సైట్ ద్వారా గుర్తించి స్వాధీనం చేసుకున్న(397) సెల్‌ఫోన్‌లను వాటి యజమానులకు అందజేయడం జరిగినదని తెలిపారు. మొబైల్ ఫోన్ జాగ్రత్తగా ఉంచుకోవాలని నేరస్తులు దొంగలించబడిన మొబైల్ ఫోన్లను దుర్వినియోగం చేసే అవకాశం ఉన్నందున అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో భైంసా ఏఎస్పీ కాంతిలాల్ పాటిల్, అదనపు ఎస్పీ (ఏఆర్) వెంకటేశ్వర్లు, నిర్మల్ డీఎస్పీ గంగారెడ్డి, ఎస్బీ ఇన్స్‌పెక్టర్ శ్రీనివాస్, డీసీఆర్బీ ఇన్స్‌పెక్టర్ మల్లేష్, ఎస్బీ సీసీ వెంకటరమణ, ఐటి కోర్ ఎస్సై రవి కుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు ప్రింటర్ అందజేత



నవతెలంగాణ-తలమడుగు

మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు డాక్టర్ అల్లూరి సంజీవ్‌రావ్ ప్రింటర్, అల్లూరి మధుకర్‌రెడ్డి సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ పిప్రి కంప్యూటర్‌ను గురువారం పాఠశాల చైర్మెన్ నేతుల గంగన్న, ప్రధానోపాధ్యాయుడు వెంకట్రావుకు అందజేశారు. పాఠశాల చైర్మెన్ నేతుల గంగన్న చేతుల మీదుగా ప్రారంభించారు. ప్రింటర్, కంప్యూటర్‌ను పాఠశాలకు అందించిన దాతలు సంజీవ్‌రావ్, మధుకర్ రెడ్డిలకు ప్రధాన ఉపాధ్యాయులు వెంకట్‌రావ్ ఉపాధ్యాయ బృందం, పాఠశాల చైర్మెన్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. వారు స్థానికంగా లేక పోయినా తను చదువుకున్న పాఠశాల పట్ల ప్రేమతో సహకరించి ప్రింటర్, కంప్యూటర్‌ను అందించడం అభినందనీయమని తెలిపారు. పూర్వవిద్యార్థులు, దాతలు కూడా ముందుకు వచ్చి పాఠశాల అభివృద్ధికి తోడ్పాటును అందించి, పాఠశాల అభివృద్ధికి సహాయ పడాలని, అప్పుడే విద్యార్థులకు మేలు జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఘనంగా కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-బోథ్

మండల కేంద్రంలో బస్టాండ్ అవరణలో గురువారం కాంగ్రెస్ ఆధ్వర్యంలో 138వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు సల్ల రవి మాట్లాడుతూ నేడు నాగ్‌పూర్‌లో కాంగ్రెస్ ఇచ్చిన 6 గ్యారంటీల అమలు చేస్తూ ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా నెరవేరుస్తామని అన్నారు. కాంగ్రెస్ బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి కృషి చేస్తుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళుందని అన్నారు. కాంగ్రెస్ ఇచ్చే ఉచిత పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మహమ్మద్, నియోజకవర్గ మైనార్టీ సెక్రటరీ నాజర్ అహ్మద్, జిల్లా యూత్ జనరల్ సెక్రటరీ వినయ్‌రెడ్డి, మండల అధికార ప్రతినిధి అబ్రర్, మండల యువజన నాయకులు అరుణ్‌రెడ్డి, రహీం, యూసుఫ్, రాయల్ తిరుపతి పాల్గొన్నారు.

నిర్మల్ : అఖిల భారత కాంగ్రెస్ పార్టీ 138వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నిర్మల్ జిల్లా కేంద్రంలో గురువారం ఘనంగా నిర్వహించారు. స్థానిక భాగ్యనగర్‌లో డీసీసీ అధ్యక్షులు కూచాడి శ్రీహరిరావు కాంగ్రెస్ జెండా ఆవిష్కరించారు. దేశానికి స్వాతంత్ర్యం తీసుకు వచ్చేందుకు కాంగ్రెస్ పార్టీ అవతరించిందని అన్నారు. కాంగ్రెస్ ఆధ్వర్యంలో దేశం ఎంతో అభివృద్ధి జరిగిందని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి కావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌లో జరుగుతున్న కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

టీబీ స్పూటం డబ్బాలను ఆశాలతో మోపించే విధానం రద్దు చేయాలి

- సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మెన సురేష్



నవతెలంగాణ-నిర్మల్

టీబీ స్పూటం డబ్బాలను ఆశలతో మోపించే విధానం రద్దు చేయాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మెన సురేష్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని ప్రజా సంఘాల కార్యాలయంలో తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. ఆశ వర్కర్స్‌తో టీబీ స్పూటం డబ్బాలను ఆశ వర్కర్స్‌తో మోపించడం అనాగరిక చర్యని అన్నారు. ఇది అంటు వ్యాధని, ప్రమాదకరమన్నారు. టీబీ పేషెంట్స్‌లను ఆశా కార్యకర్తలు మోటివెట్ చేసి టెస్టింగ్ సెంటర్‌కి పంపాలని అన్నారు. కాని తెమడ డబ్బాల్లో పేషెంట్‌తో కక్కించి ఆ డబ్బాలను టెస్టింగ్ సెంటర్ మోపించండం సరికాదన్నారు. దీనివల్ల అంటువ్యాధి రావటం, ఇతర రోగాలు ప్రభలే అవకాశం ఉంటుందన్నారు. ఏఎన్‌సీ టార్గెట్ రద్దు చేయాలన్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు. నూతన కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణిత వేతనం, ఉద్యోగ భద్రత కోసం కృషి చేయాలని కోరారు. పెరిగిన ధరలకు అనుగుణంగా రూ.18వేలు నిర్ణిత వేతనం ఇవ్వాలని కోరారు. పెరిగిన పీఆర్సీ ఎరియర్స్ వెంటనే చెల్లించాలని అన్నారు. కరోనా రిస్క్ అలవెన్సు 16 నెలల బకాయి డబ్బులని విడుదల చేయాలన్నారు. పీఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద భీమా సౌకర్యం రూ.5లక్షలు, రిటైర్డ్ బెనిఫిట్స్ రూ.5 లక్షలు వర్తింపజేయాలని అన్నారు. సంక్షేమ పథకాలు అన్నిటికీ అర్హులుగా ప్రకటించాలని కోరారు. ఆశాలకు పని భారం తగ్గించాలని, జాబ్ చార్ట్ విడుదల చేయాలని అన్నారు. పెండింగ్ యూనిఫార్మ్స్ యూనిఫార్మ్ వెంటనే అందజేయాలన్నారు. 32 రకాల రికార్డ్స్ ముద్రించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు జీ. కిషన్ కుమార్, ఆశ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగామణి, ఉపాధ్యక్షులు బి.సుజాత, భాగ్యలక్ష్మి, పద్మ, ఇంద్రమాల, సరిత, జిల్లా సహాయ కార్యదర్శి జ్యోతి, కవిత, రాధ, సులోచన, విజయ, రజిత, శ్యామల, మంజుల, వినోద, మమతా, జిల్లా కోశాధికారి రామలక్ష్మి పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-ఆదిలాబాద్ అర్బన్

ప్రభుత్వం అట్టహాసంగా ప్రారంభించిన ప్రజాపాలన 6 గ్యారంటీల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్మెన్ జోగు ప్రేమేందర్ అన్నారు. గురువారం పట్టణంలోని 49 వార్డులలో ఈ కార్యక్రమం లాంచనంగా ప్రారంభం కావడంతో ఆయా వార్డులలో లబ్దిదారులతో సందడి నెలకొంది. దరఖాస్తు ఫారాల కోసం లబ్దిదారులు జిరాక్స్ సెంటర్లకు పరిగెత్తడం, జిరాక్స్ కేంద్రాల వద్ద భారీ రద్దీ కనిపించింది. ఈ ప్రక్రియ జనవరి 6 వరకు కొనసాగనుండగా దరఖాస్తు పత్రాలను భర్తీ చేసేవారు లేక అవగాహన రాహిత్యంతో అక్కడక్కడ కొంతమంది ఇబ్బంది పడ్డారు. ఈ నేపథ్యంలో పట్టణంలోని రణదీవే నగర్, గాంధీ నగర్‌లోని దరఖాస్తు కేంద్రాలను మున్సిపల్ చైర్మెన్ జోగు ప్రేమేందర్ పరిశీలించారు. దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియను పర్యవేక్షించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ప్రజల సందేహాలకు సమాధానాలు ఇస్తూ దరఖాస్తులను స్వీకరించారు. అనంతరం మున్సిపల్ చైర్మెన్ జోగు ప్రేమేందర్ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వార్డులలో కేంద్రాల వద్ద లబ్దిదారులకు అవసరమైన సౌకర్యాలు సమకూర్చాలని సిబ్బందికి సూచించారు. ఆయన వెంట నాయకులు కొండ గణేష్, సిబ్బంది ఉన్నారు.



ప్రారంభమైన ప్రజాపాలన

నవతెలంగాణ-దహెగాం

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రజాపాలన కార్యక్రమం గురువారం మండలంలో ప్రారంభమైంది. స్థానిక పంచాయతీ కార్యదర్శులు సర్పంచ్‌ల అధ్యక్షతన గ్రామసభలు నిర్వహించి దరఖాస్తు ఫారాలను ఇచ్చి తిరిగి స్వీకరించారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న తహసీల్దార్ కవిత, ఎంపీడీఓ రాజేశ్వర్‌గౌడ్ మాట్లాడుతూ నేటి నుండి జనవరి 6వ తేదీ వరకు ఈ కార్యక్రమం గ్రామాల్లో నిర్వహించడం జరుగుతుందని, ప్రజలందరు ఐదు గ్యారెంటీల కోసం ఒకే పత్రంలో దరఖాస్తులు పెట్టుకోవాలని సూచించారు. రేషన్‌కార్డు లేని వారు తెల్ల కాగితంపై దరఖాస్తు రాసి గ్రామ పంచాయతీ కార్యాలయంలో అధికారులకు అందజేయాలని అన్నారు. ఆయా గ్రామాల్లో మొదటిరోజు ఆయా గ్రామ పంచాయతీల్లో దరఖాస్తుల స్వీకరణతో సందడి వాతావరణం నెలకొంది. ఆయా గ్రామాల్లో జరిగిన కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు, సర్పంచ్‌లు, ప్రజలు పాల్గొన్నారు.

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

3

కుమురంభీం ఆసిఫాబాద్

శుక్రవారం | డిసెంబర్ 29, 2023 | www.navatelangana.com

పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-వాంకిడి

మండలకేంద్రంతో పాటు బంబారా, కమాన, ఇందానీ, వాంకిడి గ్రామ పంచాయతీల్లో గురువారం ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీ పథకాలకు సంబంధించిన దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఎంపీపీ ముండె విమలాబాయి, జడ్పీటీసీ అజయ్‌కుమార్, సర్పంచ్ బండె తుకారాం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ప్రజలను కోరారు. దరఖాస్తు పూర్తిచేసి జనవరి 6వ తేదీ వరకు ఆయా గ్రామ పంచాయతీల్లో స్వీకరించడం జరుగుతుందని, ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడకుండా పూర్తిచేసిన దరఖాస్తులను అందజేయాలని కోరారు. కార్యక్రమంలో తహసీల్దార్ రహీమొద్దీన్, వ్యవసాయ అధికారి మిలింద్‌కుమార్, సింగిల్‌విండో చైర్మన్ జాబిరె పెంటు, డీసీ రాజ్‌కుమార్, ఆర్ఐ పవన్ పాల్గొన్నారు.

పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-పెంచికల్‌పేట్

ప్రభుత్వం ద్వారా వచ్చే ఆరు గ్యారెంటీలను సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ వెంకటేశ్వర్‌రావు అన్నారు. మండలంలోని దరోగపెల్లి, చెడ్వాయి, ఎలుకపెల్లి, కొండపెల్లి గ్రామాల్లో ప్రజాపాలన గ్రామసభలను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం అమలుచేయబోయే అభయహస్తం ఆరు గ్యారెంటీలపై ప్రజలకు అవగాహన కల్పించారు. జనవరి 6 వరకు గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో ఆయా గ్రామాల సర్పంచ్‌ల ఆధ్వర్యంలో దరఖాస్తులను అందజేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ గంగాసింగ్, సర్పంచ్‌లు సంజీవ్, కావ్య, సుజాత, దేవాజీ పాల్గొన్నారు.

ఘనంగా సీర్సిగాం భిమయ్యక్ దేవుని వార్షికోత్సవం

నవతెలంగాణ-ఆసిఫాబాద్

మండలంలోని షేకంగోంది గ్రామంలో ఆదివాసీల ఆరాధ్యదైవం సీర్సిగాం భిమయ్యక్ దేవుని వార్షిక మహోత్సవాన్ని గురువారం ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కోవ లక్ష్మి, జడ్పీ చైర్మన్ కోనేరు కృష్ణ, ఎంపీపీ అరిగేల మల్లికార్జున్, సింగిల్ విండో చైర్మన్ అలీబిన్ హైమద్‌లు హాజరై ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆదివాసీల సాంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఈ వార్షికోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన క్రీడా పోటీలలో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి సంఘ నాయకులు, కుల పెద్దలు మహిళలు పాల్గొన్నారు.

మండలంలో ప్రజాపాలన ప్రారంభం

నవతెలంగాణ-బెజ్జూరు

మండలంలోని కుకుడా, మర్తిడి, పోతపెల్లి, సులుగుపెల్లి గ్రామాల్లో ప్రజాపాలన గ్రామసభలు గురువారం ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీ పథకాలపై దరఖాస్తులను స్వీకరించారు. 22 గ్రామ పంచాయతీల్లో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటుచేసి గ్యారెంటీ పథకాలపై దరఖాస్తులు స్వీకరిస్తున్నట్టు ప్రత్యేక అధికారి వెంకటేశ్ తెలిపారు. దీనిలో భాగంగా మండల ప్రత్యేక అధికారి వెంకటేశ్, తహసీల్దార్ భువనేశ్వర్, ఎంపీడీఓ మాదవి, పీఓ రమేష్‌రెడ్డి పర్యవేక్షించారు. గ్రామసభల్లో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటుచేసి ప్రజాపాలన దరఖాస్తులను స్వీకరించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా బెజ్జూరు ఎస్సై విక్రమ్ ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు ఏర్పాటుచేశారు.

మాజీ సర్పంచ్ కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-బెజ్జూరు

మండలంలోని ఊద్సరంగపల్లి మాజీ సర్పంచ్ కొడప విశ్వేశ్వర్ కుటుంబాన్ని మాజీ జెడ్పీ చైర్మన్, బీఎస్‌పీ రాష్ట్ర కార్యదర్శి సిడాం గణపతి గురువారం పరామర్శించారు. ఇటీవల మాజీ సర్పంచ్ కొడప విశ్వేశ్వర్ తండ్రి మారయ్య అనారోగ్యంతో మరణించడంతో బాధిత కుటుంబాన్ని పరామర్శించి శ్రద్ధాంజలి ఘటించారు. ఆయన వెంట బీఎస్‌పీ నాయకులు రమేష్, తిరుపతి, శేఖర్, యశ్వంత్, భిక్షపతి ఉన్నారు.

ఆరు గ్యారెంటీలను ప్రతి ఒక్కరికి అందించాలి

నవతెలంగాణ-రెబ్బెన

ప్రజా ప్రతినిధులు, అధికార యంత్రాంగం సమన్వయంతో పనిచేసి ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందించాలని అదనపు కలెక్టర్ దీపక్ తివారీ అన్నారు. గురువారం మండలకేంద్రంలోని ఇందిరానగర్ గ్రామ పంచాయతీలో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమానికి హాజరై రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారెంటీల అమలు ప్రజాపాలనపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సంక్షేమం, అభివృద్ధి దిశగా ప్రభుత్వం చేపట్టిన ఆరు గ్యారెంటీలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందించే విధంగా ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమంలో గ్రామీణ స్థాయి నుంచి అభివృద్ధి జరిగే విధంగా క్షేత్ర స్థాయి అధికారులు ప్రణాళిక బద్ధంగా పనిచేయాలని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ జుమ్మిడి సౌందర్య ఆనంద్, జెడ్పీటీసీ వేముర్ల సంతోష్, సర్పంచ్ రాజేశ్వరి, ఎంపీడీఓ శ్రీనివాస్, మండల అధికారులు పాల్గొన్నారు.

ధన్యవాదాలు తెలిపిన టీబీజీకేఎస్ నాయకులు

నవతెలంగాణ-రెబ్బెన

నిన్న జరిగిన సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో టీబీజీకేఎస్ మద్దతు తెలిపిన ఏఐటీయూసీ సంఘానికి ఓటు వేసి గెలిపించినందుకు టీబీజీకేఎస్ వైస్ ప్రెసిడెంట్ మల్రాజ్ శ్రీనివాస్‌రావు ధన్యవాదాలు తెలిపారు. గురువారం బెల్లంపల్లి ఏరియా గోలేటి జనరల్ మేనేజర్ కార్యాలయంలోని సిబ్బందిని కలిసి టీబీజీకేఎస్ ఏఐటీయూసీ సంఘానికి ఓటు వేసి గెలిపించినందుకు వారికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు గజ్జెల్లి చంద్రశేఖర్, మారిన వెంకటేశ్, మాజీ వైస్ ప్రెసిడెంట్ నల్లగొండ సదాశివ్, అలవేని సంపత్, జీఎం కార్యాలయం ఫిట్ కార్యదర్శి గడ్డం రవీందర్, అసిస్టెంట్ ఫిట్ కార్యదర్శి మంకయ్య, నాయకులు శ్రీనివాస్, వెంకటేశ్వర్ పాల్గొన్నారు.

ప్రజాపాలన దరఖాస్తు కేంద్రాలను పరిశీలించిన ఎస్పీ

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజాపాలనలో మొదటి రోజు ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేయబడిన దరఖాస్తు కేంద్రాలను, జిల్లా ఎస్పీ డి.ఉదయ్ కుమార్‌రెడ్డి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆదిలాబాద్ ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని కొలీపుర ప్రభుత్వ పాఠశాల, మహాలక్ష్మి వాడ ప్రభుత్వ పాఠశాల, తాంసి మండలం వడ్డాడి గ్రామం గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేయబడిన దరఖాస్తు కేంద్రాలను జిల్లా ఎస్పీ పరిశీలించి ప్రజలతో, సిబ్బందితో చర్చించారు. దరఖాస్తు చేసే ప్రతి ఒక్క వ్యక్తి సరైన పద్ధతిలో ఎటువంటి తప్పులు దొర్లకుండా తమ వివరాలను పూర్తిగా పొందుపరచాలని సూచించారు. ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలను అందజేయాలని లక్ష్యంతో అభయహస్తం ప్రజాపాలన కార్యక్రమాలను నిర్వహిస్తుందని తెలియజేశారు. కార్యక్రమంలో ఆదిలాబాద్ మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్‌పెక్టర్ శ్రీనివాస్, గ్రామీణ సర్కిల్ కార్యాలయ సీఐ సైదారావు, రెండో పట్టణ సీఐ అశోక్, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రారంభమైన ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ

- హాజరైన జడ్పీ చైర్మన్ కృష్ణారావు, ఎమ్మెల్యే కోవ లక్ష్మి



నవతెలంగాణ-ఆసిఫాబాద్

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీల అమలు చేసేందుకు లబ్ధిదారుల ఎంపిక కోసం దరఖాస్తుల స్వీకరణ గురువారం జిల్లా కేంద్రంలో అధికార యంత్రాంగం ప్రారంభించింది. గ్రామపంచాయతీ సిబ్బందితోపాటు, ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది ముందుగా నిర్ణయించిన మేరకు గ్రామపంచాయతీ కార్యాలయం, రైతు వేదిక, బ్రాహ్మణవాడ ఫంక్షన్ హాల్ తో పాటు పలు ప్రత్యేక కేంద్రాల్లో దరఖాస్తులు స్వీకరించారు. దరఖాస్తుల సమర్పించడానికి లబ్ధిదారులు పెద్ద మొత్తంలో దరఖాస్తులు సమర్పించారు. వారికి ఇబ్బందులు కాకుండా అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. జనవరి 6 వరకు దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ కొనసాగుతుందని ప్రజలేవారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అధికారులు సూచించారు.

ప్రజాపాలనలో పాల్గొన్న ప్రముఖులు

ప్రజాపాలన దరఖాస్తు స్వీకరణలో భాగంగా మండలంలోని మాలన్ గొంది గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ కోనేరు కృష్ణతో పాటు, ఎమ్మెల్యే కోవలక్ష్మి పాల్గొన్నారు. సందర్భంగా వారు మాట్లాడుతూ దరఖాస్తుల స్వీకరణ ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. అనంతరం సర్పంచ్ మడవి సీత, తిరుపతిలు వారిరువురిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మల్లికార్జున్, సింగిల్ విండో చైర్మన్ అలీ బిన్ అహ్మద్ పాల్గొన్నారు.

రిటైర్డ్ ఉద్యోగులను తొలగించాలి

- డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గెడెం టీకానంద్



నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లాలోని వివిధ శాఖల్లో పదవి విరమణ పొంది అవుట్ సోర్సింగ్ విధానంలో పని చేస్తున్న వారిని వెంటనే తొలగించాలని డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గెడం టీకానంద్ డిమాండ్ చేశారు. డీవైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి కార్తీక్‌తో కలిసి కలెక్టరేట్ ఏఓ జాఫర హుస్సేన్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవి విరమణ పొందిన అనేక మంది ఉద్యోగులు అవుట్ సోర్సింగ్ విధానంలో వివిధ శాఖల్లో పని చేస్తున్నారన్నారు. దీనివల్ల నిరుద్యోగులకు అవకాశం లేకుండా పోతుందన్నారు. పదవి విరమణ పొందిన ఉద్యోగుల వల్ల శాఖల్లో అవినీతి పేరుకుపోతుందని ఆరోపించారు. రాష్ట్రంలో నూతన ప్రభుత్వం వారిని ఉద్యోగాల నుంచి తొలగించాలని నిర్ణయించిందని దీని కనుగుణంగా కొన్ని శాఖల్లో ఉద్యోగులను తీసివేసినప్పటికీ మైనారిటీ గురుకులంలో ఎంజేపీలో పని చేస్తున్న వారిని తీసివేయలేదని వెంటనే వీరిని తీసివేసి వీరి స్థానంలో అదే కళాశాలలో పనిచేస్తున్న సీనియర్ ఉపాధ్యాయులకు అదనపు బాధ్యతలు అప్పగించాలన్నారు. అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని లేదంటే నిరుద్యోగులకు అండగా నిలిచి ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

ఒక్క కుటుంబం.. ఒక్క దరఖాస్తు

- తప్పుల్లేకుండా దరఖాస్తులు పూరించాలి
- జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) రాహుల్

నవతెలంగాణ-జైపూర్

అభయ హస్తం పథకం ద్వారా అమలు చేయాలని తలపెట్టిన ఐదు గ్యారంటీలు ఒక్క దరఖాస్తుతో కుటుంబంలో అర్హులైన సభ్యులందరూ లబ్ధి పొందొచ్చని జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) రాహుల్ అన్నారు. భీమారం మండలం నర్సింగాపూర్(బి) గ్రామ పంచాయతీలో గురువారం ప్రజా పాలన గ్రామ సభను డీఆర్‌డీఓ శేషాద్రితో కలిసి ప్రారంభించారు. కుటుంబ సభ్యులు ఎవరికి వారుగా కాకుండా ఒక్క దరఖాస్తుతోనే ఆరు గ్యారంటీ పథకాలకు సంబంధించి కుటుంబ సభ్యుల వివరాలతో కూడిన సమాచారం అందించాలని సూచించారు. నాలుగు పేజీలతో కూడిన దరఖాస్తులో ముందుగా కుటుంబ సభ్యుల వివరాలు, లబ్ధిపొందాలని భావిస్తున్న పథకం వివరాలు వివరించాలని సూచించారు. తప్పులు లేకుండా దరఖాస్తును సరైన సమాచారంతో పూర్తి చేయడం ద్వారా లబ్ధిదారుల వివరాలు, లబ్ధిపొందాలని భావిస్తున్న పథకం ఆన్‌లైన్ చేయడానికి సులువవుతుందని తెలిపారు. ప్రభుత్వం సూచించిన మేరకు ఆధార్, రేషన్‌కార్డు లబ్ధిదారులకు సంబంధించిన ఫొటో దరఖాస్తుతో జత చేయాలని సూచించారు. వచ్చే నెల 3 వరకు గ్రామ పంచాయతీల వారీగా దరఖాస్తులు స్వీకరించి వెంటనే రశీదు ఇస్తారని తెలిపారు. గ్రామ సభలో తహసీల్దార్ విశ్వంబర్, ఎంపీడీఓ శ్రీనివాస్‌రావు, భీమారం జెడ్పీటీసీ భుక్య తిరుమల లక్ష్మన్, ఖాజీపల్లి ఎంపీటీసీ పెద్దల రూప బాపు, సర్పంచ్ దుర్గం మల్లేష్ పాల్గొన్నారు.



ఆరు గ్యారంటీలను సద్వినియోగం చేసుకోవాలి : పశు సంవర్ధక శాఖ జిల్లా అధికారి రమేష్

ప్రభుత్వం ప్రకటించిన గ్యారంటీ పథకాలు అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పశు సంవర్ధక శాఖాధికారి రమేష్ అన్నారు. జైపూర్ మండలం గంగపల్లి గ్రామంలో గురువారం ఉదయం తహసీల్దార్ రమేష్, ఎంపీడీఓ సత్యనారాయణ, జెడ్పీటీసీ మేడి సునిత తిరుపతి, గంగిపల్లి సర్పంచ్ పాలమాకుల లింగారెడ్డితో కలిసి ప్రజాపాలన సభలో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం అభయహస్తం పథకం ద్వారా ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలకు సంబంధించి గ్రామాల వారీగా లబ్ధిదారుల నుండి దరఖాస్తులు స్వీకరిస్తామని తెలిపారు. అన్ని గ్రామాల్లో సర్పంచులతో కలిసి వివిధ శాఖలకు చెందిన అధికారులు గ్రామ సభల ద్వారా అర్జీలు స్వీకరిస్తారని తెలిపారు.

పెరిగిన హత్య నేరాలు

- మిగతా వాటిలో తగ్గుముఖం
- వార్షిక నేరనివేదిక ప్రకటించిన ఎస్పీ



నవతెలంగాణ-ఆసిఫాబాద్

2023 పోలీసుల వార్షిక నివేదికలో గత సంవత్సరంతో పోల్చితే హత్యల్లో 35.71 శాతం పెరగగా మిగతా నేరాలు తగ్గుముఖం పట్టాయని ఆసిఫాబాద్ ఎస్పీ సురేష్‌కుమార్ తెలిపారు. గురువారం నేరాలకు సంబంధించిన వార్షిక నివేదికను ఆయన ప్రకటించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2023 సంవత్సరంలో జిల్లాలో 19 హత్య కేసులు, 95 ఆస్తి సంబంధిత నేరాలు, 4 నేరపూరిత నరహత్యలు, 4 దొమ్మి కేసులు, 21 కిడ్నాప్ కేసులు, 22 రేప్ కేసులు, 156 గాయాలు కేసులు, 88 మోసపూరిత నేరాలు, 23 ఎస్సీ, ఎస్టీ నేరాలు, 17 పోక్సో చట్టం కేసులు, 09 గంజాయి కేసులు, 26 సైబర్ నేరాలు, 154 మహిళల పై అఘాయిత్యాలకు సంబంధించిన కేసులు నమోదయ్యాయని వివరించారు. గత సంవత్సరంతో పోల్చితే హత్య కేసులు 35.71 శాతం పెరిగాయని, ఆస్తి సంబంధిత నేరాలు 27.48 శాతం తగ్గాయని తెలిపారు.

శాంతి భద్రతలు పరిరక్షణ

శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా 2023లో 1011 మంది పాత నేరచరిత్ర గల వారిని బైండోవర్ చేశామని అన్నారు. నిషేధిత మావోయిస్టు పార్టీ వారు వారి ఉనికిని చాటుకోవటానికి మన జిల్లాలోనికి ప్రవేశించి శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తారనే ముందస్తు సమాచారంతో మన స్పెషల్ పార్టీ పోలీసు బలగాలతో కూంబింగ్ ఆపరేషన్స్ నిర్వహించామని తెలిపారు. ఏప్రిల్ 28న పెంచికల్‌పేట మండలంలో మావోయిస్టు పార్టీలో చేరడానికి వెళ్తున్న ఇద్దరు వ్యక్తులను కోట ఆనంద్, చెన్నగొణి గణేష్‌లను ముందస్తు సమాచారం మేరకు అరెస్ట్ చేసి, వారి వద్ద నుంచి 25 డిటోనేటర్లు, 10 జిలెటిన్ స్టిక్స్, 01 మోటార్ సైకిళ్ళు, 02 మొబైలు ఫోన్లు, నిషేధిత మావోయిస్టు పార్టీ కరపత్రాలు స్వాధీన పరచుకుని వారిని రిమాండ్ పంపించినట్లు తెలిపారు. సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా జరగడానికి పోలీసులు కృషి చేసినట్లు వివరించారు.

ఆర్టీసీ అధికారులకు ఫిర్యాదు

నవతెలంగాణ-పెంచికల్‌పేట్

మండలంలోని చెడ్వాయి గ్రామంలోని ఎస్‌కే దస్తగిరి బస్టాండ్ కబ్జాకు గురైందని ఆ గ్రామానికి చెందిన బీజేపీ నాయకులు గురువారం ఆర్టీసీ డీపో సూపరింటెండెంట్ శ్రీనివాస్‌కు ఫిర్యాదు చేశారు. బస్టాండ్‌ను కబ్జా చేసి కిరాణ కొట్టును ఏర్పాటుచేసుకొని వినియోగించుకుంటున్నాడని తెలిపారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు పోశన్న, బోయిర నానయ్య మాట్లాడుతూ



గ్రామంలో ప్రయాణ ప్రాంగణాన్ని కబ్జా చేయడంతో ప్రయాణికులు రోడ్డుపై దుకాణాల ముందు వేచి ఉంటున్నారని, ఈ సమస్యను ఎమ్మెల్యే హరీష్‌బాబుకు తెలియజేయగా డిపో మేనేజర్‌కు చర్యలు తీసుకోవాలని తెలియజేశారన్నారు. ఆర్‌టీసీ అధికారులు స్పందించి ప్రభుత్వ ఆస్తి అయిన ప్రయాణ ప్రాంగణాన్ని స్వాధీన పరుచుకోవాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు మహేష్, శ్రీనివాస్, మోహన్, బాబాజీ పాల్గొన్నారు.

జాతీయస్థాయి బేస్‌బాల్ పోటీలకు విద్యార్థి ఎంపిక

నవతెలంగాణ-జన్నారం

మండల కేంద్రంలోని స్లేట్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థి ఏనుగు సుప్రీత్‌రెడ్డి జాతీయ స్థాయి బేస్‌బాల్ పోటీలకు ఎంపికయ్యాడని కరస్పాండెంట్ ఏనుగు శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. వరంగల్ జిల్లా తొర్రూర్‌లో జరిగిన రాష్ట్రస్థాయి బేస్‌బాల్ అండర్-14 పోటీలలో పాల్గొని మంచి ప్రతిభ కనబరిచి జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యాడన్నారు. తమిళనాడులో జరగనున్న జాతీయస్థాయి బేస్‌బాల్ పోటీలలో సుప్రీత్‌రెడ్డి పాల్గొంటారన్నారు. ఈ సందర్భంగా పీఈటీలు సంతోష్, నగేష్, రమేష్, ఉపాధ్యాయులు కృష్ణ, కిరణ్, రాజశేఖర్ విద్యార్థిని అభినందించారు.

ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ

నవతెలంగాణ-నిర్మల్

రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన, అభయ హస్తం గ్యారంటీల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని గురువారం నిర్మల్ పట్టణంలోని వార్డు నెం.01 నాయుడివాడలో జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, మున్సిపల్ చైర్మెన్ గండ్రత్ ఈశ్వర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. మహాలక్ష్మి, రైతు భరోసా, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, యువ వికాసం, చేయూత, ఆరు గ్యారంటీలు దరఖాస్తు స్వీకరణ ప్రక్రియ 28 నుంచి 06 తేదీ వరకు కొనసాగుతుందన్నారు. నిర్మల్ పట్టణ ఆయా వార్డు పరిధిలో ప్రజాపాలన కార్యక్రమం ఉంటుందని, ప్రజలు ఎవరు గాబరా చెందకుండా ఉండాలన్నారు. అర్హులైన ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సీవీఎన్ రాజు, స్థానిక కౌన్సిలర్ సాదం అరవింద్, మున్సిపల్ సిబ్బంది, మెప్మా, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

అధికారిక కార్యక్రమాల్లో కంది దూకుడు ఏంది..?

నవతెలంగాణ-ఆదిలాబాద్ అర్బన్

ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో కాంగ్రెస్ నాయకులు కంది శ్రీనివాస్‌రెడ్డి ఎలా పాల్గొంటారని బీఆర్ఎస్ నాయకులు విజ్జగిరి నారాయణ ప్రశ్నించారు. గురువారం స్థానిక ఎలక్ట్రానిక్ మీడియా సమావేశంలో మాట్లాడారు. జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి సీతక్క పాల్గొన్న అధికారిక కార్యక్రమాల్లో కాంగ్రెస్ నాయకుడు కంది శ్రీనివాస్‌రెడ్డి పాల్గొనడం సబబు కాదన్నారు. కుర్చీలు లేక అధికారులు ఇబ్బంది పడుతుంటే కాంగ్రెస్ నాయకులు అధికార దర్పాన్ని ప్రదర్శించారని ఆక్షేపించారు. జామినిలో నిర్వహించిన కార్యక్రమంలోనూ ఏ హోదాతో పాల్గొన్నారని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల అమలులో తీవ్ర జాప్యం చేస్తోందని మండిపడ్డారు. పథకాల లబ్దిదారులను ఏ ప్రాతిపధికన గుర్తిస్తారన్న అంశంపై స్పష్టత కరువైందని పేర్కొన్నారు. సమావేశంలో ఎంపీపీలు మార్శెట్టి గోవర్ధన్, గండ్రత్ రమేష్ పాల్గొన్నారు.

దివ్యాంగుల సంక్షేమ పథకాల అమలు

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

దివ్యాంగులకు ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలుపరుస్తున్నదని అదనపు కలెక్టర్ శ్యామలాదేవి అన్నారు. గురువారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించిన అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. శిక్షణ సహాయ కలెక్టర్ వికాస్ మోహతో తో కలిసి జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ దివ్యాంగుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఫించన్లు, ఇండ్ల మంజూరు, ఉచిత బస్సు సౌకర్యం, ఇతర సమస్యల పరిష్కారానికి ప్రభుత్వానికి నివేదిస్తామని అన్నారు. సదరం క్యాంపును కలెక్టర్ ఆదేశాల మేరకు త్వరలోనే నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఆత్మ విశ్వాసంతో జీవించాలని, చట్టంపై అవగాహనా కలిగి ఉండాలని అన్నారు. చదువుకు వయసుతో సంబంధం లేదని ప్రతి ఒక్కరు అక్షరాస్యులుగా మారాలని ఆకాంక్షించారు. జిల్లాలో 7070 మందికి దివ్యాంగుల ఫించన్లను ప్రతి నెల అందించడం జరుగుతుందని తెలిపారు. దివ్యాంగుల సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజాపాలనలో గ్రామ, వార్డు సభలలో దరఖాస్తులు సమర్పించవచ్చని తెలిపారు. కార్యక్రమంలో పలువురు దివ్యాంగ చిన్నారులు నృత్య ప్రదర్శనలు ఆహ్వానితులను ఆకట్టుకున్నాయి. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా దివ్యాంగులతో కలిసి అదనపు కలెక్టర్, శిక్షణ సహాయ కలెక్టర్, అధికారులు కేట్‌కట్ చేశారు. అనంతరం పలువురు దివ్యాంగులను శాలువాలు, మెమెంటోతో సత్కరించారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి మిల్కా, మైనార్టీ సంక్షేమ అధికారి రాథోడ్ రమేష్, డీఆర్డిఓ కిషన్, డీఈఓ ప్రణీత, దివ్యాంగులు, స్వచ్ఛంధ సంస్థల ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

నాగ్‌పూర్‌కు తరలి వెళ్లిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-తలమడుగు

మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌లో జరిగే 138వ కాంగ్రెస్ మహాసభలకు గురువారం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలి వెళ్లారు. మండలం నుంచి కాంగ్రెస్ కార్యకర్తలతో పాటు నాయకులను తరలించేందుకు ఎంపీపీ కళ్యాణం లక్ష్మి రాజేశ్వర్, జెడ్పీటీసీ గోక గణేష్‌రెడ్డి ఆధ్వర్యంలో తరలివెళ్లారు.

స్వచ్ఛంద సంస్థలు సేవా కార్యక్రమాల్లో ముందుండాలి

నవతెలంగాణ-ఆదిలాబాద్ అర్బన్

స్వచ్ఛంద సంస్థలు సేవా కార్యక్రమాల్లో ముందుండాలని జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్‌రెడ్డి అన్నారు. గురువారం ఎస్పీ క్యాంపు కార్యాలయంలో అమన్ ఫౌండేషన్ క్యాలెండర్‌ను ఆయన చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ అమన్ ఫౌండేషన్ ద్వారా సభ్యులు చేసిన కార్యక్రమాలను గూర్చి అభినందించారు. ఫౌండేషన్ ద్వారా చేసే కార్యక్రమాలకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. అత్యవసర సమయాల్లో సేవ చేసే అవకాశం కొందరికే లభిస్తుందని ఎల్లవేళలా ఆ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షుడు అర్బత్ ఖాన్, సభ్యులు పరమేశ్వర్ కోలట్కర్, షేక్ కలీం, రాహుల్ గజ్బరే, షేక్ అజీం పాల్గొన్నారు.

పీఎఫ్ఆర్‌డీఏ బిల్లు వెంటనే రద్దు చేయాలి

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

పీఎఫ్ఆర్‌డీఏ బిల్లు వెంటనే రద్దు చేసి, దేశవ్యాప్తంగా పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని ఆదిలాబాద్ జిల్లా టీఎన్‌జీఓ అధ్యక్షులు సంద అశోక్ పేర్కొన్నారు. గురువారం అఖిల భారత రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమైక్య ఈనెల 28 నుంచి 30వ తేదీ వరకు పశ్చిమబెంగాల్ రాష్ట్ర రాజధాని కోల్‌కత్తా నగరంలోని సమీర్ భట్టాచార్య మంచ్‌లో నిర్వహించిన జాతీయ కౌన్సిల్ సమావేశాలలో భాగంగా మొదటిరోజు భారీ ర్యాలీ చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పీఎఫ్ ఆర్‌డీఏ బిల్లు రద్దుతో పాటు ఆదాయపు పన్ను పరిధి పెంపు, ఒప్పంద, పొరుగు సేవల ఉద్యోగుల విధానం రద్దు తదితర అంశాలపై పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో టీఎన్‌జీఓ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ.నవీన్ కుమార్ పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మంచిర్యాల
శుక్రవారం | డిసెంబర్ 29, 2023 | www.navatelangana.com

పలు శుభ కార్యాలకు హాజరైన బాల్క సుమన్

రామకృష్ణాపూర్ : పట్టణంలోని పలు శుభ కార్యాలకు గురువారం మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు బాల్క సుమన్ హాజరయ్యారు. రామకృష్ణాపూర్ మాజీ సర్పంచ్, ప్రస్తుత క్యాతనపల్లి మున్సిపాలిటీ 13 వ వార్డ్ కౌన్సిలర్ జాడి శ్రీనివాస్ గృహాన్ని సందర్శించారు. ఇటీవల వివాహం జరిగిన కుమారుడు, కోడలిని ఆశీర్వదించారు. అలాగే ఎంఆర్ గార్డెన్స్‌లో సంఘవి, రాకేష్ యాదవ్ వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన 18వ వార్డు కౌన్సిలర్ ఎల్లబెల్లి గంటాలమ్మ-మూర్తి అత్త పార్వతి దశదిన కార్యక్రమంలో పాల్గొని నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ సాగర్‌రెడ్డి, బీఆర్ఎస్ పట్టణ ఇన్‌చార్జి గాండ్ల సమ్మయ్య, కౌన్సిలర్లు, బీఆర్ఎస్ యువ నాయకులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



దరఖాస్తు ఫారాల పంపిణీ

నవతెలంగాణ-జన్నారం

మండలంలోని తిమ్మాపూర్ గ్రామపంచాయతీలో గురువారం అభయ హస్తం (ఆరు గ్యారెంటీ స్కీముల) దరఖాస్తు ఫారాలను ఆ గ్రామ సర్పంచ్ జాడి గంగాధర్, కార్యదర్శి లావణ్య పంపిణీ చేశారు. అదేవిదంగా పొన్కల్ గ్రామంలో ప్రతిఇంటికి ఉచితంగా ప్రజాపాలన దరఖాస్తులను అందజేస్తున్నామని ఆ గ్రామ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ రాహుల్ తెలిపారు. డిసెంబర్ 29న పోన్కల్ గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో ప్రజా పాలన ఉంటుందన్నారు. గ్రామ ప్రజలు వివిధ పథకాలకు సంబంధించిన దరఖాస్తులను సమర్పించవచ్చని ఆయన సూచించారు.



దరఖాస్తుదారులు ఆందోళన చెందొద్దు



నవతెలంగాణ-జన్నారం

గ్రామాల్లో అభయహస్తం దరఖాస్తుదారులు ఆందోళన చెందవద్దని జనవరి 6 వరకు ప్రక్రియ కొనసాగుతుందని ఎంపీడీఓ అరుణాని, తహసీల్దార్ వేణుగోపాల్ అన్నారు. గురువారం మండలంలోని వెంకటాపూర్ మల్యాల రోటి గూడ, మర్రిగూడ గ్రామాల్లో, అభయాస్తం కార్యక్రమాలను వేరువేరుగా ప్రారంభించారు. దరఖాస్తుల దారుల నుంచి దరఖాస్తు ఫారాలను స్వీకరించారు. ఈ ప్రక్రియ జనవరి ఆరు వరకు మండలంలో ఆయా గ్రామాల్లో కొనసాగుతుందన్నారు. దరఖాస్తుదారులు తప్పకుండా ప్రతి దరఖాస్తుతో రేషన్ కార్డు ఆధార్ కార్డు జతచేయాలని సూచించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు కార్యదర్శులు ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలపై పోరాడే సంఘం ఎస్ఎఫ్ఐ

నవతెలంగాణ-జైపూర్

విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల పట్ల నిరంతరం పోరాటం చేసే ఏకైక సంఘం ఎస్ఎఫ్ఐ ఒక్కటేనని ఆ సంఘం జిల్లా కార్యదర్శి మిట్టపల్లి తిరుపతి అన్నారు. ఎస్ఎఫ్ఐ 54వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని భగత్ సింగ్ జీవిత చరిత్రపై నిర్వహించిన వ్యాస రచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు గురువారం బహుమతులు ప్రదానం చేశారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన వ్యాస రచన పోటీల్లో శివ నందిని పాఠశాలకు చెందిన విద్యార్థులు మొదటి బహుమతి పొందినట్లు తెలిపారు. విద్యాశాఖ సెక్టోరల్ అధికారి చౌదరితో కలిసి విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడుతూ 1970 సంవత్సరంలో కేరళ రాష్ట్రంలో ఏర్పాటైన ఎస్ఎఫ్ఐ నిరంతరం విద్యార్థుల సమస్యల పట్ల పోరాటం చేస్తుందని అన్నారు. దేశంలో అతి పెద్ద విద్యార్థి సంఘంగా గుర్తింపు తెచ్చుకోవడంతో పాటు భగత్ సింగ్, చేగువేరా, అంబేద్కర్ స్పూర్తితో నిరంతరం దేశ సమైక్యత కోసం పోరాటాలు చేస్తుందన్నారు. ఎస్ఎఫ్ఐ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థుల్లోని సృజనాత్మకతను బయటకు తీయడం కోసం ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులతో పాటు ఎస్ఎఫ్ఐ నాయకులు పాల్గొన్నారు.


విజేతలకు బహుమతులు ప్రదానం

మండలంలో కమ్ముకున్న మంచు దుప్పటి



నవతెలంగాణ-జైపూర్

ఉమ్మడి జైపూర్ మండలాన్ని పొగమంచు దుప్పటి కమ్మేసింది. గురువారం ఉదయం 11 గంటల వరకు సూర్యుడు కనిపించలేదు. దట్టంగా కమ్ముకున్న పొగమంచులో ఎదురెదుగా ఉన్న వ్యక్తిని గుర్తించ లేని పరిస్థితి ఏర్పడింది. జైపూర్-భీమారం మధ్య జాతీయ రహదారిపై కమ్ముకున్న పొగమంచుతో వాహణాల రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడ్డాయి. ఎదురుగా వస్తున్న వాహణాలను గుర్తించలేని పరిస్థితుల్లో పలువురు లారీ డ్రైవర్లు తమ వాహణాలను రోడ్డు పక్కన నిలిపివేయడం కన్పించింది. తప్పనిసరిగా ప్రయాణాలు కొనసాగించాల్సిన పరిస్థితుల్లో తమ వాహణాలను పరిమితమైన వేగంతో ప్రయాణాలు సాగించారు. అదేవిధంగా రైతులు పొద్దుపొడిచే వరకు తమ పశువులను వదలలేదు. ఉదయం పదిన్నర గంటల నుండి పొగమంచు కొద్దికొద్దిగా తొలగిపోవడంతో వాహణాల రాకపోక మొదలైంది.

కార్మికులు ఇచ్చిన తీర్పుకు మరిన్ని పోరాటాలు చేస్తాం

నవతెలంగాణ-రామకృష్ణాపూర్

కార్మికులు ఇచ్చిన మెజారిటీతో మరింత బలంగా పోరాటాలు చేస్తామని సీఐటీయూ మందమర్రి బ్రాంచ్ అధ్యక్షుడు ఎస్.వెంకటస్వామి, కార్యదర్శి అల్లి రాజేందర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మందమర్రి ఏరియాలో ప్రాతినిధ్య సంఘంగా ఎఐటీయూసీ గెలుపుకు పూర్తిస్థాయి మద్దతు తెలిపి ఏరియాలో గెలిపించిన టీబీజీకేఎస్‌కు ధన్యవాదాలు తెలిపారు. గుర్తింపు సంఘంగా మెనిఫెస్టోలో ఇచ్చిన హామీలను తప్పనిసరిగా అమలు చేసి కార్మికుల మన్ననలు పొందాలని కోరారు.

శ్రీయుత గౌరవనీయులైన జూనియర్ సివిల్ జడ్జి కోర్ట్ ఆమనగల్, రంగారెడ్డి జిల్లా
STC.NI.No.30/2022
Between:-
Jarpula Shankar .... Complainant
And
Bongoni Suman Goud
..... Accused

Accused/respondent కి కోర్టు సమన్లు STC.Ni.No. 30/2022లో నిందితులుగా ఉన్న, B. సుమన్‌గౌడు s/o B.మోహన్ గౌడు వయస్సు 29 సంవత్సరములు, వృత్తి:వ్యాపారం ,నివాసం: SD-84. Srirampur colony, Mancherial Town and also R/o at H.No.1-1-336/62,Vivek nagar,Chikkadpally, Near peoples Park, Chikkadpally, Hyderabad 50002.T.S. మీపై Complainant /Petitioner గా ఉన్న Jarpula Shanker S/o J.Balu, age about 44 years, Occ: business R/o 1-127/1, Nagireddiguda,Nymathapur Village, kadthal Mandal Ranga reddy district, T.S. గారు JFCM/ JCJ ఆమనగలు కోర్టులో Cheque bounce case U/S 138 and 142 Ni act క్రింద మీపై ఈ case వేసినారు కానీ మీరు కోర్టుకు సమన్లు/ నోటసులు ఉద్దేశపూర్వకంగా తీసుకోకుండా తప్పించు కొనుచున్నారు. ఈ ప్రకటన కోర్టు నుండి పబ్లికేషన్ కొరకు అనుమతి పొంది ఇట్టి నోటీసు పేపర్ ద్వారా పై కేసు తేదీ 23.1. 2024 రోజు మీరు కోర్టుకు హాజరు కాగలరు .ఆ రోజు మీరు కానీ మీ వకీల్ ద్వారా కానీ కోర్టుకు హాజరు కాగలరు. మీరు కోర్టుకు హాజరు కానియెడల ఏకపక్షంగా తీర్మానించబడును దీనికి వారు బాధ్యులు కారు
//కోర్టు వారి ఆదేశాల మేరకు//
ఇట్లు
MOHD. JAMEEL AHMED
Advocate
Kalwakuthy,
Nagarkurnool Dist.
Cell.No.9440873749

ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ



నవతెలంగాణ-మందమర్రి

మందమర్రి మున్సిపాలిటీ పరిధిలోని 19వ వార్డులోని వాణి విద్యానికేతన్ స్కూల్ వద్ద ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని గురువారం శ్రీకాంత్‌రెడ్డి డిస్టిక్ స్పోర్ట్స్ అధికారి, ప్రజా పాలన ప్రత్యేక అధికారి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ గద్దె రాజు, 19వ వార్డ్ అధికారి డాటా ప్రాసెసింగ్ అధికారి బి.శ్యాంబాబు, రీసోర్స్ పర్సన్లు టి అరుణ, బి జ్యోతి, మెడికల్ సిబ్బంది సునీత, పోలీస్ సిబ్బంది ఎస్ పద్మ, ఓబిలు స్వాతి, పుష్ప పాల్గొన్నారు.

సమిష్టి కృషితోనే విజయం సాధించాం

● వాసిరెడ్డి సీతారామయ్య

నవతెలంగాణ-నస్పూర్

సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో అందరి కృషితోనే విజయం సాధించామని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య అన్నారు. గురువారం నస్పూర్ శ్రీరాంపూర్ ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ ఎన్నికల్లో కృషి చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. గెలుపు ఓటములతో సంబంధం లేకుండా అందరం ఐక్యంగా పోరాడితేనే హక్కులు సాధిస్తామని, ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పనిచేయాలని కోరారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల ప్రకారం కొత్త గనుల ఏర్పాటు, ఇన్కమ్ టాక్స్ యాజమాన్యమే చెల్లించే విధంగా, ప్రతి కార్మికునికి సొంత ఇంటి పథకం, ఖాళీగా ఉన్న క్వాటర్లను ఎవరి క్వార్టర్ వారికే ఇప్పించడానికి కృషి చేస్తామని తెలిపారు.



మొదలైన ప్రజాపాలన దరఖాస్తులు

నవతెలంగాణ-నస్పూర్

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్నా ఆరు గ్యారెంటీల అమలులో భాగంగా డిసెంబర్ 28వ తేదీ నుండి జనవరి 6వ తేదీ వరకు ప్రజా పాలన దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. దీనిలో భాగంగా గురువారం నస్పూర్ మున్సిపాలిటీ పరిధిలో ప్రతి వార్డులో ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేసి అధికారులు, కౌన్సిలర్లు దరఖాస్తులను స్వీకరించారు. 13వ వార్డు నాగార్జున కాలనీ, ఆర్ అండ్ ఆర్ తాళ్ళపల్లి ఫంక్షన్ హాల్‌లో మాజీ వైస్ చైర్మన్ తోట శ్రీనివాస్ ప్రారంభించారు. మహాలక్ష్మి, రైతు భరోసా, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, చేయూత పథకంల కొరకు అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.



ఘనంగా కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం

నవతెలంగాణ-జన్నారం

కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆ పార్టీ మండల పట్టణ అధ్యక్షుడు దుమల రమేష్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు ఏనుగు సుభాష్‌రెడి మాట్లాడుతు ఇదేశం కోసం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్నో త్యాగాలు చేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మోహన్‌రెడ్డి, మాజీ కోఆప్షన్ సభ్యులు పసిఉల్లా, ముత్యం రాజన్న, ఎంపీటీసీ రియాజొద్దీన్, ఎస్టీ సెల్ అధ్యక్షుడు నందు నాయక్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మామిడి పెల్లి ఇందయ్య, రజాక్ పాల్గొన్నారు.

మందమర్రి : కాంగ్రెస్ ఆవిర్భావ వేడుకలను మందమర్రి పట్టణంలో ఘనంగా నిర్వహించారు. చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేక్ ఆధ్వర్యంలో గురువారం మందమర్రి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నోముల ఉపేందర్ గౌడ్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు.

లక్సెట్టిపేట : కాంగ్రెస్ పార్టీ 139వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను గురువారం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక విశ్రాంతి భవనంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చెల్ల నాగభూషణం ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడానికి ప్రతి ఒక్కరూ సిద్ధం కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు చింత అశోక్ పాల్గొన్నారు.


జన్నారంలో..


లక్సెట్టిపేటలో..

రామకృష్ణాపూర్ : పట్టంలోని స్థానిక సూపర్ బజార్‌లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం ఆ పార్టీ139వ ఆవిర్భావ దినోత్సవాన్ని పట్టణ కమిటి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు పల్లెరాజు జెండా ఆవిష్కరించారు. అనంతరం కేకు స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం పీసీసీ ప్రధానకార్యదర్శి పిన్నింటి రఘునాథ్ రెడ్డి, గోపతి రాజయ్య, సీనియర్ నాయకులు అబ్దుల్ అజీజ్, డికొండ శ్యామ్ గౌడ్, ఒడ్నాల శ్రీనివాస్, మేకల శ్రీనివాస్, మహంకాలి శ్రీనివాస్, పందిని కృష్ణ, పుల్లూరి కళ్యాణ్, సత్యాపాల్, ఎర్రవెల్లి రాజేష్, యూత్ అధ్యక్షులు రామకష్ణ, శ్రీకాంత్ రెడ్డి, మహిళ నాయకురాళ్ళు సజన పాల్గొన్నారు.

జైపూర్ : కాంగ్రెస్ నాయకులు స్వతంత్ర పోరాటంలో అలుపెరుగని పోరాటం చేశారని ఆ పార్టీ మండల అధ్యక్షుడు ఎండీ ఫయాజోద్దీన్ అన్నారు. గురువారం ఆయన పార్టీ జిల్లా నాయకులు రిక్కుల శ్రీనివాస్ రెడ్డితో మండల కేంద్రంలో పార్టీ ఆవిర్భావ దినోత్సవంలో భాగంగా జెండా ఆవిష్కరించారు. తెలంగాణ రాష్ట్రంలో అధికారాన్ని చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు అర్హులైన వారికి అందే విదంగా కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

రక్తదాన కార్యక్రమం..

ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల యూత్ కాంగ్రెస్ నాయకులు గురువారం రక్తదానం చేశారు. యూత్ అధ్యక్షుడు ఆసంపల్లి శ్రీకాంత్ ఆధ్వర్యంలో పలురువు నాయకులు మంచిర్యాల జిల్లా కేంద్రంలో రెడ్ క్రాస్ సొసైటీ ద్వార ప్రభుత్వ ఆస్పత్రిలో రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు పత్తి సురేష్, ప్రధాన కార్యదర్శి కొదాది సూర్య ఆసంపల్లి తిరుపతి, గోదరి విజయ్, సుధాకర్, కుమార్ పాల్గొన్నారు.


జైపూర్‌లో..

IN THE COURT OF THE HON'BLE I ADDL. JUNIOR CIVIL JUDGE AT: MANCHERIAL
O.S.No. 222 OF 2023
Between:
Degala Mallamma W/o. D. Veeraiah, M/o. Degala Sai Mahender, Aged: 67 years, Occ: House wife, R/o. H.No: 65-124, 2 Zone, Mandamarri, Distrtict: Mancherial.
... Plaintiff
And
1. Gayatri Co-operative urban bank ltd, Mancherial Branch, Mancherial.
2. All Concerned
...Defendant

Whereas the above plaintiffs have filed a suit for declaration of status against you and the said suit is posted on 24.01.2024 for your appearance.

Therefore you are directed to be present either in person or through advocate at above 10.30 am on 24.01.2024 before the said court answering the claim. Failing which the matter will be heard and determined in your absence.

"By Order of the court"
Siva Rama Krishna.s,
Laxmi Prasanna &
S. Uma Maheshwari
Advocates
Mancherial
Cell:9849421421

ఆశ్రమ ఉన్నత పాఠశాలలో ప్యానల్ పర్యవేక్షణ



నవతెలంగాణ-జన్నారం

మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాలలో గురువారం పర్యవేక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్యానల్ అధికారి డీటీడీఓ గంగారం ఈ సందర్భంగా మాట్లాడుతూ పాఠశాలలోని భౌతిక, మానవ వనరులను పరిశీలించారు. ఆయా ఉపాధ్యాయుల బోధన పద్ధతులకు సంబంధించి, పరిశీలించి తగు సూచనలను చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సివిరావు, హెచ్ఎస్‌పి అనసూర్య, ప్యానల్ టీం లీడర్ సత్యనారాయణ పాల్గొన్నారు.

అటవీ అధికారుల సంఘం నూతన కమిటీ ఎన్నిక



నవతెలంగాణ-కాసిపేట

తెలంగాణ రాష్ట్ర జూనియర్ అటవీ అధికారుల సంఘం జిల్లా నూతన కమిటీని రాష్ట్ర ఎన్నికల అధికారి ప్రశాంత్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. మందమర్రి ఇల్లందు క్లబ్లో నిర్వహించిన జిల్లా ఎన్నికల్లో మంచిర్యాల జిల్లా అధ్యక్షులుగా ఏ సుభాష్, జనరల్ సెక్రెటరీగా అబ్దుల్ అజార్, వైస్ ప్రెసిడెంట్‌గా లాల్బాయి, ఆర్గనైజింగ్ సెక్రెటరీగా బి ప్రవీణ్ నాయక్, జాయింట్ సెక్రెటరీగా ఎం జ్యోతి, కోశాధికారిగా పి.సతీష్‌లు ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన కమిటీకి అటవి శాఖ అధికారులు, సిబ్బంది అభినందనలు తెలిపారు. తమపై నమ్మకంతో ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు తెలుపుతూ ఫారెస్ట్ అధికారుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల పరిశీలకులు ముసావీర్, ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు నదేశ్, కృష్ణ, ప్రవీణ్ మహజన్ పాల్గొన్నారు.

ప్రజాపాలనకు దరఖాస్తుల వెల్లువ



నవతెలంగాణ-హాజీపూర్

ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా 6గ్యారంటీలకు గురువారం నుండి దరఖాస్తుల స్వీకరణ ప్రారంభమైంది. మండలంలోని నాగారం, చిన్నగోపాలపూర్, ఘడ్‌పూర్, ర్యాలీ గ్రామాల్లో తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా గురువారం అభయహస్తం గ్యారెంటీల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని అట్టహాసంగా అధికారులు ప్రారంభించారు. మొదట గ్రామాల్లో ప్రజలతో గ్రామ సభ ఏర్పాటు చేసి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రజలకు పంపిన సందేశాన్ని అధికారులు చదివి వినిపించారు. అనంతరం లబ్ధిదారుల నుంచి దరఖాస్తుల స్వీకరించారు. చిన్న గోపాలపూర్ గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన కార్యక్రమ తీరును మంచిర్యాల నియోజకవర్గ పరిశీలకులు జడ్పీ సిఈఓ నరేందర్, మండల స్పెషల్ ఆఫీసర్ రవీందర్‌రెడ్డితో కలిసి పరిశీలించి అధికారులకు తగు సూచనలిచ్చారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రతి గడపకు సంక్షేమ ఫలాలు అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం అభయ హస్తం కింద అర్హులైన లబ్ధిదారుల నుండి దరఖాస్తులు స్వీకరిస్తోందని పేర్కొన్నారు. కార్యక్రమంలో తహశీల్దార్ సతీష్‌కుమార్, ఎంపీడీఓ మహ్మద్ అబ్దుల్‌హై, వ్యవసాయ అధికారిణి మార్గం రజిత, డిప్యూటీ తహశీల్దార్ హరిత, ఎంపీవో శ్రీనివాస్‌రెడ్డి, ఐకేపీ ఏపీఎం గడ్డం శ్రీనివాస్‌గౌడ్, ఎలక్ట్రిసిటీ ఏఈ మహేందర్‌రెడ్డి, పంచాయతీరాజ్ ఏఈ కామేశ్వర్‌రెడ్డి, ఉపాధి హామీ ఏపీఎం మల్లయ్య ఆర్ఐ మంగ, వ్యవసాయ విస్తరణ అధికారులు కనకరాజ్, శ్రీనిక, మనీషా, ఉపాధి హామీ ఈసి శ్రీనివాస్‌రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, మండల కో అప్షన్ సభ్యుడు రఫీక్ పాల్గొన్నారు.

దండేపల్లి : మండలంలో ముందుగా ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం పలు గ్రామాలలో ప్రజాపాలన దరఖాస్తులను అధికారులు స్వీకరించారు. దీనికోసం ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేసినట్లు తహసీల్దార్ సంధ్యారాణి, ఎంపీడీవో మల్లేశం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలెవరూ ఆందోళన చెందవద్దని, అందరి నుండి దరఖాస్తులు స్వీకరిస్తామని తెలిపారు. మహాలక్ష్మి, రైతుభరోసా, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇళ్లు, చేయూత పథకాల కోసం ఒకే దరఖాస్తులో వివరాలు సమర్పించాల్సి ఉంటుందన్నారు. స్వీకరించిన దరఖాస్తులకు రశీదులు ఇస్తామని, వాటిని జాగ్రత్తగా ఉంచుకోవాలని సూచించారు.

కాసిపేట : మండలంలోని సోమగూడెం(కె), లంబాడితాండ(కె), మామిడిగూడెం, చిన్న ధర్మారం గ్రామ పంచాయతీల్లో ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా గ్రామ సభలను ప్రారంభించారు. ఈ సంధర్భంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలకు సంబంధించిన దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ గంగారాం, ఎంపీడీఓ ఎంప అలీం, తహసీల్దార్ బోజన్న. సర్పంచ్లు సపాట్ శంకర్, సంపత్ నాయక్, ఎంపీటీసీలు కొండబత్తుల రాంచందర్, అక్కపల్లి లక్ష్మీ, ఉప సర్పంచ్లు కనుకుల రాకేశ్, తిరుమల్, ఎంపీఓ నాగరాజు, హెచ్ఎంలు రాథోడ్ రమేశ్, సుధాకర్ నాయక్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రాధిక, ఉపాధ్యాయులు జంగంపల్లి సురేశ్, కార్యదర్శులు సురేశ్, శ్వేత, కీర్తి పాల్గొన్నారు.

5

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

ఆదిలాబాద్

శుక్రవారం | డిసెంబర్ 29, 2023 | www.navatelangana.com

జూనియర్ ఫారెస్ట్ అధికారుల సంఘం అధ్యక్షుడికి సన్మానం

ఉట్నూర్ : జిల్లా జూనియర్ ఫారెస్ట్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన అజ్మీర నరేష్‌ను ఉమ్మడి జిల్లా ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంఘం, బంజారా సేవా సంఘం లంబాడి హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. వృత్తితో పాటు సామాజిక బాధ్యతగా అనేక రంగాల్లో ముందుండి సహాయ సహకారాలు అందిస్తున్నారని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయుల సంఘం జిల్లా అధ్యక్షుడు రాజేష్ నాయక్, బంజారా సేవా సంఘం జిల్లా గౌరవాధ్యక్షులు భూక్య కిషన్ నాయక్, మున్యాల సర్పంచ్ సురేష్ నాయక్, జేఏసీ జిల్లా నాయకులు రాథోడ్ నారాయణ నాయక్, లంబాడి జేఏసీ ప్రధాన కార్యదర్శి రామారావు నాయక్ పాల్గొన్నారు.



పోడు భూముల దరఖాస్తులు కూడా స్వీకరించాలి

నవతెలంగాణ-కాగజ్‌నగర్

రాష్ట్ర ప్రభుత్వం స్వీకరిస్తున్న ప్రజాపాలన దరఖాస్తులలో పోడు భూములకు సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను కూడా స్వీకరించాలని తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కోట శ్రీనివాస్ డిమాండ్ చేశారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు ప్రజల వద్దకు వెళ్లి దరఖాస్తులు స్వీకరించడాన్ని తాము స్వాగతిస్తున్నామని, అదే సమయంలో పోడు రైతులు కొన్నేళ్లుగా పోడు పట్టాల కోసం పోరాడుతున్నందున ఆ సమస్యకు కూడా దరఖాస్తులు స్వీకరించాలని కోరారు. నూతన రేషన్‌కార్డులు, ఇతరత్రా సమస్యల కోసం కూడా దరఖాస్తులు స్వీకరించాలని కోరారు.



వెల్లువెత్తిన వినతులు..!

- దరఖాస్తుల ఫారాల కొరతతో లబ్ధిదారుల అవస్థలు
- తక్కువ కౌంటర్ల కారణంగా కేంద్రాల వద్ద నిరీక్షణ
- ఉమ్మడి జిల్లాలో ప్రారంభమైన 'ప్రజాపాలన' సభలు
- జామినిలో లాంఛనంగా ప్రారంభించిన మంత్రి సీతక్క

కొత్త ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీలను తీసుకునేందుకు దరఖాస్తులు వెల్లువెత్తాయి. ఆయా పథకాలను పొందేందుకు జనం ఎగబడ్డారు. అధికారులు గ్రామాలు, వార్డులకు పంపించిన దరఖాస్తులు తగినంత లేకపోవడంతో లబ్ధిదారులు అవస్థలు పడాల్సి వచ్చింది. దరఖాస్తులను జిరాక్స్ తీసుకునేందుకు లబ్దిదారులు ఈ కేంద్రాల వైపు పరుగుల తీశారు. దీంతో జిరాక్స్ కేంద్రాలు జనంతో కిటకిటలాడాయి. ఇదే అదనుగా భావించిన ఆయా కేంద్రాల నిర్వాహకులు రుసుం పెంచడం పేదలకు ఇబ్బందిగా మారింది. మరోపక్క ప్రభుత్వం ప్రజాపాలన పేరిట తలపెట్టిన సభలు గురువారం ఉమ్మడి జిల్లావ్యాప్తంగా ప్రారంభమయ్యాయి. జనవరి 6వ తేదీ వరకు కొనసాగే ఈ సభల్లో ఆరు గ్యారెంటీలకు ఆర్జీలు ఇచ్చేందుకు జనం భారీగా తరలివచ్చారు. గ్రామ పంచాయతీ కార్యాలయాలు, వార్డుల్లో కమ్యూనిటీహాల్‌లు లబ్ధిదారులతో నిండిపోయాయి. తొలి రోజు కావడంతో జనం రద్దీకి సరిపడా టెంట్లు, కౌంటర్లు, ఇతరాత్ర సదుపాయాలు తగినంత కల్పించలేదు. దీంతో లబ్దిదారులు ఇబ్బందులు పడాల్సి వచ్చింది.



నవతెలంగాణ- ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం కొలువుదీరిన పక్షం రోజుల్లోనే ఆరు గ్యారెంటీలను అమలు చేసే దిశగా అడుగులు వేస్తోంది.ఇందులో భాగంగా ఇప్పటికే మహాలక్ష్మీ పథకంలో భాగంగా మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం కల్పించడంతో పాటు ఆరోగ్యశ్రీని రూ.10లక్షలకు వర్తింపజేస్తోంది. మిగితా పథకాల కోసం సైతం ప్రజల నుంచి ఆర్జీలు స్వీకరించాలని నిర్ణయించిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా ప్రజాపాలన పేరిట గురువారం నుంచి జనవరి 6వ తేదీ వరకు ఆయా పథకాలకు సంబంధించి దరఖాస్తులు తీసుకుంటోంది. తొలి రోజున ఎంపిక చేసిన గ్రామాలతో పాటు పట్టణాల్లోని వార్డుల్లో ప్రజల నుంచి దరఖాస్తులు తీసుకున్నారు. గత ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలతో పాటు కొత్తగా పథకాలు తీసుకురావడంతో వాటిని పొందేందుకు సభల వద్ద బారులు తీరారు. చాలా ఏండ్ల నుంచి ఇండ్లు, రేషన్‌కార్డులు లేకపోవడం.. రూ.500లకే గ్యాస్ సిలిండర్ సౌకర్యం, మహిళలకు రూ.2500 అందజేయడం, రైతుభరోసా కింద రైతులు, కౌలు రైతులతో పాటు వ్యవసాయ కూలీలకు సైతం ప్రభుత్వం ఆర్థిక సాయం అందించడంతో పాటు అనేక మంది వీటి కోసం దరఖాస్తులు అందజేశారు. గృహజ్యోతి కింద 200యూనిట్ల ఉచిత విద్యుత్ సౌకర్యం, చేయూత కింద పింఛన్ల కోసం ఆర్జీలు అందించారు.

దరఖాస్తుల కొరతతో అవస్థలు..!

దరఖాస్తుల కొరత కారణంగా జనం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. గ్రామాలు, వార్డుల్లో కేవలం వంద వరకు మాత్రమే దరఖాస్తు ఫారాలు ఆయా కేంద్రాల్లో ఉండగా.. జనం అధికం కావడంతో వాటిని పొందేందుకు ఇబ్బందులు ఏర్పడ్డాయి. అనేక మంది ఫారాలను జిరాక్స్ తీయించేందుకు పరుగులు తీయాల్సి వచ్చింది. మరోపక్క ప్రభుత్వం అందించే ఆరు గ్యారెంటీ పథకాలకు కేవలం రేషన్‌కార్డు, ఆధార్‌కార్డు ఉంటే సరిపోతుందని చెబుతోంది. దరఖాస్తు ఫారంలో ఇచ్చిన కాలమ్స్‌ను పూర్తిచేయాలని..వాటిలో అడిగిన వివరాలను పొందుపర్చాలని సూచించింది. కానీ చాలా మంది రేషన్, ఆధార్‌కార్డులతో పాటు బ్యాంకు పాస్‌బుక్, గ్యాస్ కనెక్షన్ పుస్తకం, పట్టాదారు పాస్‌పుస్తకం తదితర వాటిని దరఖాస్తులకు జత చేశారు. దీంతో వాటిని జిరాక్స్ తీయించేందుకు జనం జిరాక్స్ కేంద్రాలకు పరుగులు తీశారు. పల్లెల్లో కొన్ని చోట్ల జిరాక్స్ కేంద్రాలు అందుబాటులో లేకపోవడంతో అవస్థలకు గురయ్యారు. కానీ ప్రభుత్వం సూచించిన రెండు కార్డులతో పాటు మిగితా వాటిని కూడా జత చేస్తే లబ్దిదారులకే మంచిదని..దరఖాస్తులో ఏమైనా నెంబర్లు తప్పులు రాస్తే వీటిని చూసి సరిచేసేందుకు అవకాశం ఉంటుందని అధికారులు చెబుతున్నారు. మరికొందరు పేద లబ్దిదారులు దరఖాస్తులు పూరించేందుకు ఇబ్బందులు పడగా.. కొందరు యువకులు స్వచ్ఛందంగా సాయం అందించారు. మరోపక్క అధికారులు సూచించిన ప్రకారం ఆయా చోట్ల కౌంటర్లు ఏర్పాటుచేయకపోవడంతో దరఖాస్తులు అందించేందుకు ఆర్జీదారులు గంటల తరబడి నిరీక్షించాల్సి వచ్చింది. ఈ సమస్య పట్టణంలోని పలు వార్డుల్లో అధికంగా కనిపించింది.

ఆదిలాబాద్‌లో 11,595 దరఖాస్తులు

ఆదిలాబాద్ జిల్లాలో 468 గ్రామ పంచాయతీలతో పాటు మున్సిపాలిటీ పరిధిలోని 49వార్డులకు తొలి రోజున 11,595 దరఖాస్తులు వచ్చాయి. ఆదిలాబాద్ మున్సిపాలిటీలోని అన్ని వార్డుల్లో ఈ సభలు నిర్వహించగా.. 77గ్రామాల్లో ప్రజాపాలన సభలు జరిగాయి. పట్టణ పరిధిలో 5347 దరఖాస్తులు రాగా గ్రామీణ ప్రాంతాల్లో 6248 ఆర్జీలు వచ్చాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ గుడిహత్నూర్ మండలంలోని మల్కాపూర్, పట్టణంలోని రణదివెనగర్, గాంధీనగర్ వార్డుల్లో దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఆర్జీదారులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు. జిల్లా ఎస్పీ ఉదయ్‌కుమార్‌రెడ్డి తాంసి మండలం వడ్డాడి, పట్టణంలోని కొలిపుర, మహాలక్ష్మీవాడ కేంద్రాలను పరిశీలించారు.



ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ

- పరిశీలించిన ఆర్డీవో, ప్రత్యేక అధికారులు



నవతెలంగాణ-ముథోల్

కాంగ్రెస్ ప్రభుత్వం 'అభయహస్తం' గ్యారంటీ పథకాలకు లబ్ధిదారుల ఎంపిక కోసం 'ప్రజాపాలన దరఖాస్తు' కార్యక్రమాన్ని గురువారం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించింది. ఇందులో భాగంగా మండలంలోని మచ్కల్, రాంటెక్, విట్టోలి, విట్టోలి తండా గ్రామాల్లో అధికారులు దరఖాస్తులను స్వీకరించారు. మహాలక్ష్మి, రైతు భరోసా, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, చేయూత అయిదు పథకాల వివరాలు దరఖాస్తు ఫారంలో ఉన్నాయని వివరించారు. ప్రతి పథకానికి వేర్వేరుగా దరఖాస్తు చేసుకోనవసరం లేకుండా ఏ పథకానికి అర్హులైనవారు ఆ పథకానికి అవసరమైన వివరాలు మాత్రమే దరఖాస్తు ఫారంలో నింపాల్సి ఉంటుందని అధికారులు తెలిపారు. అన్ని పథకాలకు అర్హులైనా ఒకే దరఖాస్తులోని ఆయా వివరాలు నింపితే సరిపోతుందన్నారు. దరఖాస్తులు తీసుకునేందుకు అధికారులు ప్రత్యేకంగా కౌంటర్లను ఏర్పాటు చేశారు. దరఖాస్తు ఫారంతో పాటు రేషన్‌కార్డు, ఆధార్ కార్డు జిరాక్స్ కాపీలు, తదితర వివరాలను దరఖాస్తుదారులకు వివరించారు. ఈ సందర్భంగా భైంసా ఆర్డీఓ కోమల్‌రెడ్డి, ప్రత్యేక అధికారి సుదర్శన్‌లు ప్రజాపాలన దరఖాస్తు స్వీకరణ కౌంటర్లను పరిశీలించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగ కుండా వారికి సహకరించాలన్నారు. ఈ సందర్భంగా తహసీల్దార్ ఎండీ అతికొద్దిన్, ఎంపీడీఓ సురేష్‌బాబులకు పలు సలహా సూచనలను ఇచ్చారు. గురువారం సాయంత్రం వరకు విట్టోలిలో 160, విట్టోలి తండలో 84, రాంటెక్‌లో 110, మచ్కల్‌లో 34 దరఖాస్తులు వచ్చినట్లు సంబందిత అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు అశ్విని మైసాజీ, సత్తయ్యగౌడ్, విజేష్, కాంగ్రెస్ నాయకులు ప్రేంనాథ్‌రెడ్డి, గోవింద్ పటేల్, అజీజ్, ఎంపీఓ శిరీషారెడ్డి, ట్రాన్స్‌కో ఏఈఈ శ్రీకాంత్, సూపర్‌వైజర్ సరోజిని, ఏఈఓలు విలాస్, సిరాజ్‌లు, పంచాయతీ కార్యదర్శులు, ఐకేపీ సీసీలు, గ్రామస్తులు పాల్గొన్నారు.



తలమడుగు : కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టే ఆరు గ్యారంటీల అమలుకు ప్రజాపాలన కార్యక్రమాన్ని చేపట్టి దరఖాస్తులు స్వీకరించేందుకు గురువారం గ్రామసభలు నిర్వహించారు. మొదటి విడత కార్యక్రమంలో భాగంగా మండలంలోని లక్ష్మీపూర్, పల్సి(కె), లచ్చంపూర్, పల్లి(బి) గ్రామాల్లో లబ్దిదారుల నుంచి అధికారులు దరఖాస్తులు స్వీకరించారు. కొన్ని గ్రామాల్లో జిరాక్స్ మిషన్లు, ఫోటోలు, కరెంట్ బిల్లులు అందుబాటులో లేకపోవడంతో ప్రజలు అధికారులకు దరఖాస్తులు అందించడం కోసం ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ముఖ్యంగా గిరిజన ప్రాంతాల్లో సమస్యలు ఎదురవుతున్నాయని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజా పాలనలో తహసీల్దార్ రాజమోహన్, ఎంపీడీఓ రమకాంత్, డిప్యూటీ తహసీల్దార్ ప్రభాకర్, సీనియర్ అసిస్టెంట్ అజీమ్, సర్పంచులు తొడసం రాధ మనోహర్, గంగమ్మ రాజేశ్వర్, పాయల జ్ఞానేవ్, వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

ఎన్ఎస్‌యూఐ అధ్యక్షుడి ఇంటికెళ్లిన మంత్రి సీతక్క



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

రాష్ట్ర పంచాయతీరాజ్, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క జిల్లా పర్యటనలో భాగంగా గురువారం ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు శాంతన్‌రావు ఆహ్వానం మేరకు ఆయన ఇంటికెళ్లారు. ఇంటికొచ్చిన మంత్రికి నూతన వస్త్రాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పలు అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు.

ఎన్‌పీఏ అవార్డు అందుకున్న వైద్యుడు

నిర్మల్ : నిర్మల్ జిల్లా కేంద్రానికి చెందిన డాక్టర్ ఉదిగిరి రామకృష్ణ తిరువనంతపురంలో జరిగిన 98వ నేషనల్ ఐఎంఏ కాన్ఫరెన్స్‌లో ప్రతిష్టాత్మకమైన అత్యున్నత నేషనల్ ప్రెసిడెంట్ అప్రిసియేషన్ అవార్డును గురువారం అందుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్, నేషనల్ ఐఎంఏ ప్రెసిడెంట్ శరత్ కుమార్ అగర్వాల్, ప్రెసిడెంట్ ఎలక్ట్ అశోకన్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా నిర్మల్ జిల్లా బీసీ సంక్షేమ సంఘం తరుపున, జిల్లా ఐఎంఏ సభ్యులు, ప్రముఖ వైద్యులు ఆయనకు హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపి అభినందించారు.



ఆరు గ్యారెంటీలను సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-సిరికొండ

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనున్న ఆరు గ్యారెంటీలను అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ పెందూర్ అమృత్‌రావ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో ప్రజాపాలన కార్యక్రమాన్ని ఎంపీడీవో సురేష్‌తో కలిసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడారు. గ్యారంటీలైన మహాలక్ష్మి, రైతుభరోసా, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, చేయూత పథకాల కోసం ఆయా గ్రామాలలో దరఖాస్తులను రాష్ట్ర ప్రభుత్వం ఆహ్వానిస్తోందన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ శ్రీకాంత్, సర్పంచ్ నర్మద పెంటన్న, ఎంపీటీసీ పర్వీనా లతీఫ్, ఉప సర్పంచ్ తోకల చిన్నరాజన్న, ఏఎస్ఐ రమేష్, పంచాయతీ కార్యదర్శి అరుణ్, ఫీల్డ్ అసిస్టెంట్ ఈశ్వర్, స్వామి, దత్తు, జింక లక్ష్మణ్, భూమన్న పాల్గొన్నారు.

ఉట్నూర్ : కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీల కోసం ఏర్పాటు చేసిన ప్రజాపాలన కార్యక్రమం గురువారం ప్రారంభమైంది. మండల ప్రజాప్రతినిధులు, అధికారులు వివిధ గ్రామాల్లో దరఖాస్తులు తీసుకున్నారు. కార్యక్రమంలో ఎంపీపీ పంద్ర జైవంత్‌రావు, ఎంపీడీఓ తిరుమల, సర్పంచ్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



వేతనాల కోసం ఆందోళన

- కమిషనర్ హామీతో ఆందోళన విరమణ



నవతెలంగాణ-కాగజ్‌నగర్

మున్సిపల్ కార్మికులు తమకు రావాల్సిన వేతనాల కోసం గురువారం తెల్లవారుజామున ఐదు గంటలకే ఆందోళనకు దిగారు. తమకు మూడు నెలలుగా వేతనాలు చెల్లించకపోవడంతో కార్మికులు మున్సిపల్ కార్యాలయం ముందు ఆందోళన చేపట్టారు. తెల్లవారుజామున ఐదు గంటలకే కార్యాలయానికి వచ్చిన కార్మికులు విధులకు వెళ్లకుండా కార్యాలయం ముందు బైటాయించారు. ఈ సందర్భంగా మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శంకర్, సంజీవ్ మాట్లాడుతూ మున్సిపాలిటీలో 19 ఏజెన్సీల పరిధిలో 140 మంది కార్మికులు పని చేస్తుండగా, ఇందులో పది గ్రూపులకు సంబంధించిన కార్మికులకు ఒక నెల వేతనం ఇచ్చి, మిగిలిన గ్రూపులకు సంబంధించిన కార్మికులకు అసలు వేతనాలే చెల్లించలేదని అన్నారు. మొత్తం మంది కార్మికులకు మూడు నెలల వేతనాలు ఇవ్వాలని, ఈఎస్ఐ, పీఎఫ్ చెల్లించాలని డిమాండ్ చేశారు. దీనితో మున్సిపల్ కమిషనర్ అంజయ్య కార్యాలయానికి వచ్చి కార్మికులతో మాట్లాడారు. ఒకట్రెండు రోజులలో కార్మికులకు వేతనాలు చెల్లిస్తామని, ఈఎస్ఐ, పీఎఫ్‌కు సంబంధించి ఏప్రిల్ వరకు గడువు అడగడంతో కార్మికులు అంగీకరించి విధుల్లో చేరారు.

ఇన్‌సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ వెంటనే నిర్వహించాలి

- టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎ.స్వామి



నవతెలంగాణ-బజార్‌హత్నూర్

బదిలీలు, ప్రమోషన్ల ప్రక్రియ చేపట్టడానికి వీలుగా ఇన్‌సర్వీసు ఉపాధ్యాయులందరికీ వెంటనే టెట్ నిర్వహించాలని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎ.స్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో నిర్వహించిన మండల మహాసభలో మాట్లాడారు. రాష్ట్రంలోని ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత తీవ్రంగా ఉందని, ఉపాధ్యాయులకు ప్రమోషన్లు ఇవ్వడం ద్వారా ఆ ఖాళీలను భర్తీ చేస్తే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించే అవకాశం ఉందని తెలిపారు. కోర్టు కేసుల కారణంగా నిలిచిపోయిన బదిలీలు, ప్రమోషన్ ప్రక్రియను వెంటనే చేపట్టడానికి వీలుగా ఇన్‌సర్వీస్ టీచర్లకు టెట్ నిర్వహించి తద్వారా ప్రమోషన్ ఇచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు. వర్క్ అడ్జెస్ట్మెంట్ పేరుతో ప్రాథమిక పాఠశాల నుండి ఉపాధ్యాయులను హైస్కూళ్లకు పంపించడం ద్వారా ప్రాథమిక విద్య కుంటుపడే అవకాశం ఉందన్నారు. తాత్కాలిక ఉపశమన మార్గాలు మానుకొని శాశ్వత పరిష్కారం దిశగా ప్రభుత్వం ఆలోచించాలని కోరారు. ప్రభుత్వ ఉద్యోగుల, ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని, కేజీబీవీ, ఎస్ఎస్ఎ ఉద్యోగుల నవంబర్ నెల జీతాన్ని వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి శ్యాంసుందర్, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు కె.రాజశేఖర్, మండల అధ్యక్షులు ఎం.రాజేందర్, కేజీబీవీ ఎస్ఓ రీత, కేజీబీవీ సిబ్బంది పాల్గొన్నారు.

అసలైన లబ్ధిదారులకు పోడు భూముల పట్టాలు ఇప్పించండి



నవతెలంగాణ -ఆదిలాబాద్‌అర్బన్

నేలను చదును చేసుకుని సాగు చేసుకుంటున్న అసలైన లబ్ధిదారులకు పోడు భూముల పట్టాలు ఇప్పించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ముడుపు ప్రభాకర్‌రెడ్డి గురువారం ఇన్చార్జి మంత్రి సీతక్కకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం సాగు చేసిన మొత్తం భూమికి పట్టాను ఇవ్వకుండా సగభాగానికే పట్టాలు ఇచ్చిందని గుర్తు చేశారు. దీంతో అనర్హులకు మిగతా సగభాగం అప్పనంగా అంది అసలైన లబ్ధిదారులకు అన్యాయం జరిగిందన్నారు. క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితులను పరిశీలించి అసలు చదును చేసుకుని సాగు చేసుకుంటున్న లబ్ధిదారులకు పోడు భూముల పట్టాలను ఇప్పించాలని కోరారు. అలాగే షెడ్యూల్ తెగలు అధికంగా ఉన్న జిల్లాకు గిరిజన యూనివర్సిటీని మంజూరు చేయించాలని విజ్ఞప్తి చేశారు. సుమారు 5వేల కుటుంబాలకు ఉపాధి అవకాశాలు లభించే సిసిఐ పరిశ్రమను పున:ప్రారంభించాలని కోరారు. జిల్లాలో అత్యధిక సాగులో పత్తిని పండిస్తున్నందున టెక్స్‌టైల్స్ పార్కును ప్రారంభించాలని కోరారు. హైదరాబాద్‌కు దూరభారం తగ్గించేందుకు ఆదిలాబాద్ టూ ఆర్మూర్ రైల్వేలైన్ నిర్మాణం చేపట్టాలని, తాంసి బస్టాండ్ దగ్గర రైల్వే అండర్ బ్రిడ్జిని త్వరగా పూర్తి చేయాలని కోరారు. చనాక-కోర్టా బ్యారేజీ పనులు పూర్తి చేసి రబీలో రైతులకు సాగునీరు అందించాలని, మున్సిపాలిటీ పరిధిలో గుడిసెలు వేసుకొని నివసిస్తున్న వారికి ఇళ్ల పట్టాలు మంజూరు చేయాలని కోరారు. ఆయన వెంట సిపిఐ పట్టణ కార్యదర్శి అరుణ్‌కుమార్, మండల కార్యదర్శి ఎస్కె పాషా, గణేష్, రాందాస్, ఎం.పుష్ప, తుడం భూమన్న ఉన్నారు.

ప్రోగ్రాం అధికారిగా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ గజానన్



నవతెలంగాణ -ఆదిలాబాద్‌టౌన్

జిల్లా ఎయిడ్స్, లెప్రసీ ఇన్చార్జి ప్రోగ్రామ్ అధికారిగా తాంసి పీహెచ్‌సీ వైద్యులు డాక్టర్ గజానన్ నియమితులయ్యారు. గురువారం ఆయన బాధ్యతలు స్వీకరించారు. గతంలో పనిచేసిన డాక్టర్ శ్రీకాంత్ ఉన్నత చదువుల నిమిత్తం వెళ్లడంతో ఆయన స్థానంలో డాక్టర్ గజానన్‌ను నియమించారు. బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ గజానన్‌కు డిప్యూటీ పారామెడికల్ అధికారులు వామన్‌రావ్, మధుసూదన్, రమణ అభినందనలు తెలిపారు